DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, జనవరి 12, 2026

# గోదావరి నది సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- వైభవంగా నదీ హారతి.. వెల్లువెత్తిన భక్తి భావం
- ప్రతి ఆదివారం 'దక్షిణ అయోధ్య'లో ఆధ్యాత్మిక వేడుక

11 లో





# తెలంగాణ వైపు జనసేన చూపు..

## టీడీపీ,బీజేపీ,జనసేన త్రిపక్ష పొత్తుకు రంగం సిద్ధమవుతోందా?

- పవన్ కళ్యాణ్ కదలికలపై నిఘా..
- బూత్ స్థాయి నిర్మాణాలపై సీక్రెట్ కసరత్తు..
- 2029లో రాజకీయ పటానికి భారీ మార్పులు
- బీసీ రాజ్యాధికారంతో కమలం దండయాత్ర
- తెలంగాణ రాజకీయాల్లో కొత్త యుద్ధానికి తెర
- కాంగ్రెస్ హామీలే కమలం అస్త్రాలు
- ముందే మొదలైన 2029 రాజకీయ పోరు
- బీసీ కార్డ్‌తో తెలంగాణపై బీజేపీ కన్ను
- రాబోయే ఎన్నికలకు సీక్రెట్ వ్యూహం
- బీఆర్ఎస్ కుటుంబ కలహాలే బీజేపీ ఆయుధాలు
- కాంగ్రెస్ వైఫల్యాలపై రాజకీయ దాడి..
- పవన్ ఫ్యాక్టర్‌తో దక్షిణ రాజకీయాలు కదిలేనా..?
- బీసీ ఓటు బ్యాంక్ లక్ష్యంగా కమలం మౌన యుద్ధం

తెలంగాణలో రాజకీయ చక్రం మళ్లీ తిరగబోతుందా అనే ప్రశ్నలు మొదలయ్యాయి. బీసీలకు రాజ్యాధికారం అజెండాతో బీజేపీ ముందస్తు వ్యూహాలు అమలు చేస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ ఇచ్చిన 42% రిజర్వేషన్ హామీపై సందేహాలను కమలం ఆయుధంగా మలుస్తోంది. ప్రభుత్వ హామీల అమలుపై జిల్లాల వారీగా నివేదికలు సిద్ధమయ్యాయని తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీలోని కుటుంబ కలహాలను తెరపైకి తేవాలని కమలం పార్టీ భావిస్తోంది. కాంగ్రెస్ లోపాలను బహిర్గతం చేస్తూ ప్రజల్లో అసంతృప్తిని పెంచే యత్నం జరుగుతోంది. బీసీ ఓటు బ్యాంక్‌ను లక్ష్యంగా చేసుకుని గ్రామస్థాయి ప్రచారానికి ప్రణాళికలు సిద్ధం. ఇప్పటినుంచే 2029 శాసనసభ ఎన్నికల వ్యూహాలు అమలులోకి వస్తున్నాయి. ఈ పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో యుద్ధ వాతావరణానికి సంకేతమవు తున్నాయి. రాబోయే ఎన్నికలు రాష్ట్ర రాజకీయ చరిత్రలో కీలక మలుపుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

తెలంగాణ పొలిటికల్ బ్యూరో, డీడీ9 వార్త

2 లో




# మేడారం పనులు పేరుతెచ్చేలా ఉండాలే

## అందరు సమన్వయంతో జాతర సక్సెస్ చేద్దాం

- గద్దెల విస్తరణ పనులు ఎంతో అద్భుతం
- మిగతా పనులు కూడా తొందరగా పూర్తిచేయండి
- ఆ ముగ్గురు మంత్రుల కృషిఫ ఫలితమె
- ఆదివాసి సంస్కృతి సంప్రదా యం ఉట్టిపడేలా ఉన్నాయి,
- ఉపముఖ్యమంత్రి భట్టి ఐ టి మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు

12 లో



ఏటూరునాగారం క్రైం, డి డి 9 వార్త : మేడారం పనులు పేరు తెచ్చేవిధంగా ఉండాలని,,జాతర విజయ వంతమె ప్రభుత్వ లక్ష్మమని తెలిపారు, డి సి ఎం భట్టి,ఐ టి మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు ,రెవిన్యుమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, ఉప ముఖ్యమంత్రి భట్టి ఇద్వర్యంలొ అయిదుగురు మంత్రులకు కలెక్టర్ ,ఎస్పి మిగతా అధుకారులు ఘనస్వాగతం పలికారు, హెలుక్యాప్టర్ ల్యాండ్ కాగానే సీతక్క అధికారులు వెల్లి పూలమాల బొకే అందజేసి శాలువతొ సన్మానించారు అనంతరం డోలివాయిద్యాలతొ గద్దెల కుచేరుకున్నారు,సమ్మక్క-సారలమ్మ పగిడిద్దరాజు , గోవిందరాజు లను దర్సించుకుని మొక్కులు సమర్పించారు, ఈ గద్దెలు విస్తరణ పనులు ఎంతొబాగున్నాయన్నారు అంతెకాకుండా మాష్టర్ ప్లాన్ లొ బాగంగా ఆర్కిటిక్ ప్లాన్ తొచేసిన పనులు ప్లాన్ ప్రకారం చేశారని అభినందించారు,.

# విద్యుత్ శాఖలో అవినీతి జలగలు

- మీటర్ కేటాయించాలంటే ముడుపులు ఇవ్వాల్సిందే
- ట్రాన్స్‌ఫార్మర్ కేటాయింపులో వేలల్లో డిమాండ్
- అధికారుల అడ్డగోలు వసూళ్లు..
- ఉన్నతాధికారులు దృష్టి సారించాలి

12 లో





# తెలంగాణ వైపు జనసేన చూపు..

- పవన్ కళ్యాణ్ కదలికలపై నిఘా..
- బూత్ స్థాయి నిర్మాణాలపై సీక్రెట్ కసరత్తు..
- **2029**లో రాజకీయ పటానికి భారీ మార్పులు
- బీసీ రాజ్యాధికారంతో కమలం దండయాత్ర
- తెలంగాణ రాజకీయాల్లో కొత్త యుద్ధానికి తెర
- కాంగ్రెస్ హామీలే కమలం అస్త్రాలు
- ముందే మొదలైన **2029** రాజకీయ పోరు
- బీసీ కార్డ్‌తో తెలంగాణపై బీజేపీ కన్ను
- రాబోయే ఎన్నికలకు సీక్రెట్ వ్యూహం
- బీఆర్ఎస్ కుటుంబ కలహాలే బీజేపీ ఆయుధాలు
- కాంగ్రెస్ వైఫల్యాలపై రాజకీయ దాడి..
- పవన్ ఫ్యాక్టర్‌తో దక్షిణ రాజకీయాలు కదిలేనా..?
- బీసీ ఓటు బ్యాంక్ లక్ష్యంగా కమలం మౌన యుద్ధం

## టీడీపీ,బీజేపీ,జనసేన త్రిపక్ష పొత్తుకు రంగం సిద్ధమవుతోందా?




**తెలంగాణ పొలిటికల్ బ్యూరో, డీడీ9 వార్త :** తెలంగాణ రాజకీయాల్లో నిశ్శబ్దంగా కానీ తీవ్రతరంగా జరుగుతున్న పరిణామాలపై ఇంటెలిజెన్స్ వర్గాలు అప్రమత్తమయ్యాయి. కొండగట్టు అంజన్న దర్శనం తర్వాత జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ పై చూపు పెట్టినట్టు అంతర్గత నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ కు పరిమితమైన జనసేన, తెలంగాణ రాజకీయాల్లోకి విస్తరణకు వ్యూహాత్మక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

పవన్ కళ్యాణ్ పర్యటనల కదలికలను కేంద్ర నిఘా సంస్థలు గమనిస్తున్నాయి. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో జనసేన అభిమాన సంఘాల కార్యాచరణను పార్టీ స్థాయి వ్యవస్థగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఇంటెలిజెన్స్ నివేదికలు చెబుతున్నాయి. ప్రతి నియోజకవర్గంలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయాలన్న ఆలోచన కార్యరూపం దాల్చే దశకు చేరిందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. బూత్ కమిటీల ఏర్పాటు, వాలంటీర్ నెట్ వర్క్ నిర్మాణం, సోషల్ మీడియా టీముల నియామకం ఇప్పటికే మొదలైందన్న సమాచారం.

గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మౌనంగా నియామక ప్రక్రియ నడుస్తోందని ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఇదంతా సాధారణ రాజకీయ కార్యకలాపాలుగా కనిపించినా, దీని వెనుక దీర్ఘకాల వ్యూహం ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో టీడీపీ, జనసేన, బీజేపీ త్రిపక్ష పొత్తుపై లోతైన చర్చలు సాగుతున్నాయని కూడా నిఘా నివేదికలు సూచిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ లో విజయవంత మైన ఈ పొత్తు మోడల్ ను తెలంగాణలో అమలు చేయాలన్న ఆలోచన కీలక నేతల మధ్య చర్చకు వచ్చిందని సమాచారం. ఈ పొత్తు కుదిరితే అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి రాజకీయ షాక్ గా మారే అవకాశాలు ఉన్నాయని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఇప్పటికే తెలంగాణలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంక్ పెరుగుతున్న నేపథ్యంలో జనసేన ఎంట్రీ సమీకరణాలను తారుమారు చేయవచ్చని అంచనాలు. ముఖ్యంగా యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, మధ్యతరగతి వర్గాల్లో పవన్ కళ్యాణ్ పట్ల అనుకూలత పెరుగుతున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. బీఆర్ ఎస్ పునరుద్ధరణ ప్రయత్నాల మధ్య కొత్త రాజకీయ శక్తి రంగప్రవేశం చేస్తే పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారనుంది.

కొన్ని నియోజకవర్గాల్లో ఇప్పటికే "ప్రయోగాత్మక అభ్యర్థుల"పై సర్వేలు కూడా జరుగుతున్నాయని సమాచారం. సీట్ల సాధ్యాసాధ్యాలపై అంతర్గత అంచనాలు సిద్ధం చేసినట్టు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి.

స్థానికంగా బలమైన నాయకులను గుర్తించి భవిష్యత్ రాజకీయ పెట్టుబడిగా తీర్చిదిద్దే ప్రయత్నాలు మొదలయ్యాయి. మొత్తంగా చూస్తే ఇది సాధారణ రాజకీయ ఆసక్తి కాదని, 2029 అసెంబ్లీ ఎన్నికల లక్ష్యంగా రూపొందించిన దీర్ఘకాల వ్యూహమని స్పష్టమవుతోంది. పవన్ కళ్యాణ్ అధికారిక ప్రకటన చేస్తే తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారే అవకాశం ఉందన్న అంచనాలు బలపడుతున్నాయి. రాబోయే రోజుల్లో జరిగే ప్రతి కదలిక కూడా రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చరిత్రకు పునాది వేయబోతుందన్న సంకేతాలు రాజకీయ వర్గాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

### పొత్తు కుదిరితే తెలంగాణ రాజకీయాలు చిత్తు...

దక్షిణాదిన రాజకీయ చక్రం తిప్పేందుకు భారతీయ జనతా పార్టీ కొత్త వ్యూహాలను అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ వ్యూహంలో కీలక పాత్ర పోషించేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను 'ప్రధాన అస్త్రంగా' వినియోగించాలన్న ఆలోచన కమలం పార్టీ అధిష్టానంలో బలంగా వినిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మోడల్ ను తెలంగాణలోనూ అమలు చేయాలన్న ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. తెలంగాణలో ఇప్పటికే కొంత బలమున్న బీజేపీకి, టీడీపీ, జనసేన అండగా నిలిస్తే రాజకీయంగా మరింత పటిష్టంగా మారే అవకాశాలు ఉన్నాయని కమలం పార్టీ అంచనా వేస్తోంది. ఈ దిశగా అంతర్గతంగా సర్వేలు, గోప్యమైన నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా యువత, మధ్యతరగతి, ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకును పవన్ కళ్యాణ్ ద్వారా ఆకర్షించాలన్న వ్యూహం తెరపైకి వచ్చినట్లు సమాచారం. తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఇప్పటికీ తెలుగుదేశం పార్టీకి బలమైన కేడర్ ఉండటం ఈ పొత్తుకు అదనపు బలం చేకూర్చే అంశంగా బీజేపీ భావిస్తోంది.

ఇక ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వంలోని పలువురు నేతలు ఒకప్పుడు టీడీపీ నుంచి వచ్చిన వారేనన్న రాజకీయ చరిత్ర కూడా ఈ వ్యూహానికి బలం చేకూర్చుతోంది. దీంతో భవిష్యత్ రాజకీయ సమీకరణాల్లో టీడీపీని కీలక భాగస్వామిగా తీసుకోవాలన్న ఆలోచన బలపడుతోంది. పవన్ కళ్యాణ్ ను ముందు వరుసలో ఉంచి, వెనుక నుంచి బీజేపీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతుందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో సాధ్యాసాధ్యాలపై సర్వేలు కూడా పూర్తి చేసినట్లు సమాచారం. అభ్యర్థుల బలాబలాలు, ఓటర్ల మూడ్ పై గోప్య నివేదికలు సిద్ధమయ్యాయని చెబుతున్నారు. ఈ పొత్తు కార్యరూపం దాల్చితే తెలంగాణ రాజకీయాలు పూర్తిగా మలుపు తిరిగే అవకాశం ఉందన్న అభిప్రాయాలు బలపడుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ ఎస్ మధ్య పరిమితమైన రాజకీయ పోరు త్రికోణ రాజకీయ పోరుగా మారనుంది. మొత్తంగా చూస్తే దక్షిణాదిన కమలం పార్టీ తన రాజకీయ వేర్లను బలంగా నాటేందుకు పవన్ కళ్యాణ్ ను కేంద్రంగా చేసుకున్న వ్యూహం తెలంగాణలో భారీ రాజకీయ ప్రకంపనలకు దారితీయనున్నదన్న అంచనాలు రాజకీయ వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తున్నాయి.

### బీసీ అజెండాతో తెలంగాణపై కమలం కన్ను?

తెలంగాణలో రాజకీయ పట్టు సాధించాలన్న లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ అధిష్టానం కొత్త వ్యూహాలను అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. తెలంగాణ ప్రజల సంక్షేమం, బీసీలకు రాజ్యాధికారం అనే ప్రధాన అజెండాను ముందుకు తెచ్చి ప్రజల్లోకి వెళ్లాలని కమలం పార్టీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ వ్యూహంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇస్తామని ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ అంశాన్ని ప్రధాన ఆయుధంగా మార్చాలని భావిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతూ ప్రజల్లో అసంతృప్తిని పెంచే ప్రయత్నాలకు బీజేపీ సిద్ధమవుతోంది. ప్రభుత్వ పథకాలు పూర్తిగా అమలుకాక పోవడంపై జిల్లాల వారీగా నివేదికలు సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ నివేదికల ఆధారంగా ప్రజల్లో ప్రభుత్వ వైఫల్యాలను బహిర్గతం చేసే ప్రచార యుద్ధాన్ని మొదలు పెట్టాలని కమలం పార్టీ భావిస్తోంది. అదేవిధంగా టీఆర్ ఎస్ పార్టీలో కొనసాగుతున్న కుటుంబ కలహాలు, అంతర్గత విభేదాలను తెరపైకి తీసుకొచ్చి రాజకీయంగా దెబ్బతీయాలన్న యోచనలో బీజేపీ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీలో ఉన్న లోపాలు, మంత్రుల మధ్య నెలకొన్న విభేదాలను కూడా ప్రజల్లోకి తీసుకువచ్చి రాజకీయ లాభం పొందాలన్న వ్యూహం సిద్ధమవుతోంది. ఈ ముందస్తు వ్యూహాలన్నీ 2029 శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన దీర్ఘకాల ప్రణాళికగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బీసీ ఓటు బ్యాంకును లక్ష్యంగా చేసుకుని గ్రామస్థాయి నుంచి నగర స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రచార బృందాలు, సోషల్ మీడియా టీములను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలన్నీ కార్యరూపం దాల్చితే తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ, యుద్ధ వాతావరణం నెలకొనే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# బిఆర్ఎస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**మంగపేట, జనవరి 11డీడీ 9వార్త**

బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఇవాళ మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పూసాల నరసింహారావు తండ్రి లక్ష్మయ్య ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన లక్ష్మణ్ బాబు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

అదేవిధంగా, బుచ్చంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకురాలు మెట్టు కవిత అత్త మెట్టు లక్ష్మి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి కుటుంబాన్ని కూడా లక్ష్మణ్ బాబు పరామర్శించారు. శోకసంతప్త కుటుంబానికి ధైర్యం చెప్పి, ఎలాంటి సమస్య వచ్చినా తనను సంప్రదించాలని, బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వారి వెంట ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి కూడా ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాటి కృష్ణయ్య, తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు, ఎండి వలీ బాబా, తాడూరి రఘు, చిట్టిమల్ల సమ్మయ్య, పూజరి శ్రీనివాస్, యలవర్తి శ్రీనివాసరావు, ముకుందం, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు యగ్గడి అర్జున్, చిలకమర్రి లక్ష్మయ్య, చిలకమర్రి రాజేందర్, దంతనపల్లి నరేందర్, జాడి రాంబాబు, దీకొండ బాబు, జమిడే నాగేష్, గోమాసు మాణిక్యం, పూసాల నరసింహారావు, పూసాల బాబు, పూసాల ప్రభాకర్, పూసాల సమ్మయ్య, చిన్నపెల్లి సమ్మయ్య, కేశవులు, బంధువుల సత్యం, బుచ్చంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు బూరుగుల వెంకట మల్లు, మండల ఉప్పలయ్య, సామా మల్లారెడ్డి, నక్క యాకయ్య, ఎర్ర ఎంకన్న, మండల రమేష్, పిట్టల సురేష్, సతీష్, బొగ్గుల సతీష్, వీరనేని రమేష్, కాటూరి విజయ, మద్దెల రాజు, సామా రేణుక, సామా చంద్రమ్మ, సామాలక్ష్మి తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని కుటుంబాలకు నివాళులు అర్పించారు.

# మేడారంలో చిన్నారి గల్లంతు ఘటన కలకలం..!!

- **జంపన్న వాగు సమీపంలో చిన్నారి గల్లంతై కేకలు వేసె**
- **పోలీసుల సాయంతో కమాండ్ కంట్రోల్ రూంలో అప్పగింత,,**
- **చిన్నారిని సీతక్క తీసుకెళ్లు తుండగా,,చూసినభక్తులు,,**
- **తల్లిదండ్రులకు అప్పగించిన సీతక్క,,**



**ఏటూరునాగారం క్రైం**

లక్షలాది మంది భక్తజనంలో ఓ చిన్నారి గల్లంతైన ఘటన మేడారంలో కలకలం రేపింది,ఆదివారం సెలవుదినం కావడంతో తెలంగాణా, జిల్లాలు, పొరుగురాష్టాల నుంచి భక్తులు ప్రముఖులు బస్సులు,వాహనాలలో తరలివచ్చారు, గద్దెలు ఐటిడి ఏ క్యాంపు కార్యాలయం, జంపన్నవాగు ఆర్టీసివైజంక్షన్ లో లక్షలాది మంది రద్దీగా ఉన్నారు జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి ఓడ్డుకు వచ్చి కొత్త బట్టలు కట్టుకుని మూటలు పిల్లలవైపుకు చూడగా చిన్నారి గల్లంతయి కనిపించకుండా పోయింది ఆ చిన్నారి తల్లిదండ్రులు కేకలు వేస్తు ఏడ్చుకుంటూ పరుగులు తీశారు ఇదేసమయంలో మంత్రీ సీతక్క పోలీసులతో కలసికాలినడకన వాగుసమీపంలోకి వస్తుంది ఒంటరిగా ఏడుస్తున్న ఆ చిన్నారిని చూసినసీతక్క దగ్గరికి తీసి ఎత్తుకుంది పక్కనె ఉన్న ఎస్పీ కేకన్ కు ఇచ్చారు పర్యటన ముగించుకుని గద్దెల పక్కనగల కమాండ్ కంట్రోల్ భవనానికి చేరుకున్నారు మూకుమ్మడిగా అనౌన్స్ చేశారు జంపన్నవాగు సమీపంలో చిన్నారిగోదుమ రంగుబట్టలతో ఉన్నది కంట్రోల్ భవనం వద్దకు రాగలరు అనిచెప్పడంతో తల్లిదండ్రులు అక్కడికి చేరుకుని వివరాలు తెలిపారు విషయం తెల్సుకున్న సీతక్క ,,ఎస్పీ వాల్లకు అప్పజెప్పారు ఎస్పీకి, సీతక్కకు కృతజ్ఞతలు తొలిపారు, జాతరకు వచ్చిన భక్తులు తమపిల్లల పట్లజాగ్రత్తగా ఉండాలనిసూచనలిచ్చారు,

## కొయ్యురు గొత్తి కోయ గూడెంలో

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ



**మంగపేట జనవరి11డీడీ 9వార్త**

ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలం చింత గూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని కొయ్యుర గొత్తి కోయ గూడెంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ ఆదేశాలు, అలాగే ములుగు జిల్లా పాలనాధికారి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా అధ్యక్షులు దివాకర్ టీఎస్ (ఐఏఎస్) సూచనల మేరకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.

ఆభయ ఫౌండేషన్ అందించిన దుస్తులను చింత గూడెం సర్పంచ్ అల్లెం అనిత నర్సింగరావు, ఉపసర్పంచ్ దుర్గం అనిత ప్రభాకర్, బుట్టయి గూడెం సర్పంచ్ జాడి రాంబాబు, కన్నాయి గూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి అఫ్సర్ పాషా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ములుగు జిల్లా పాలక మండలి సభ్యుడు ముస్కు గోవర్ధన్ రెడ్డి సమక్షంలో గొత్తి కోయ గూడెంలోని 20 కుటుంబాలకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మొత్తం 6 కుర్తాలు, 44 పిన్నోస్, 44 బ్లౌజులు, 16 బ్లాంకెట్లు, 44 నెక్కర్లు, 6 పైజామాలు, 26 ట్రౌజర్లు, 66 షర్టు తదితర అవసరమైన దుస్తులను అందజేశారు. గిరిజన కుటుంబాలకు ఇవి ఎంతో ఉపయుక్తంగా మారాయని నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగల సుమన్, ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ నెంబర్ సునార్కని రాంబాబు, మాజీ ఉపసర్పంచ్ జంగా కృష్ణ, యూత్ అధ్యక్షులు గోస్కుల నవీన్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ గోస్కుల సదన్ రావు, యూత్ నాయకులు మహేష్, సాంబయ్యతో పాటు గొత్తి కోయ గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆదివాసీ, గిరిజన కుటుంబాలకు భరోసాగా నిలుస్తాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.




# యువశక్తి యూత్ సభ్యులకు స్పోర్ట్స్ కిట్

- **అందించిన గ్రామ సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్**
- **త్వరలో గ్రంథాలయం ఏర్పాటు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు మండలం కాశీందేవిపేట గ్రామంలోని యువశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులకు స్పోర్ట్స్ కిట్ గ్రామ సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని మరియు యువతకు మొదటి ప్రాధాన్యమిచ్చి అన్ని వసతులతో గ్రంథాలయము కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

# నిద్రావస్తలో ఉన్న సి సి కెమెరాలు పునరుద్ధీకరణ

**మంథని, జనవరి 11 (డిడి 9 వార్త);**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నాలుగు సంవత్సరాలు నిద్రావస్తలో ఉన్న సి సి కెమెరాలను నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి గారు ఆదివారం రోజున పునరుద్ధీకరణ పనులను ప్రారంభించారు.నాలుగు సంవత్సరాలుగా నిద్రావస్థలో ఉన్న సి సి కెమెరాలను అధికారులు పట్టించుకోలేదు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చొరవ తీసుకొని సి సి కెమెరాల పనులను ప్రారంభించారు గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి గారిని కల్వచర్ల గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు సభ్యురాలు మల్యాల పద్మ, బూస కనకయ్య, బూస అజయ్,బూడిద సంపత్, కోలిపాక చంద్రయ్య, ప్రజలు పాల్గొన్నారు.

# పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, జనవరి 11 (డిడి 9 వార్త)**

ఈ రోజు మంథని పట్టణంలోని హనుమాన్, మహా గణపతి, శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయాల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ, అలాగే మంథని నియోజకవర్గ వాసులు సుఖసంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



# పంచాయతీ ఎన్నికల ఖర్చు సమర్పణలో అభ్యర్థుల సతమతం

- **నిబంధనలకు మించి ఖర్చు చేసిన సర్పంచ్, వార్డు సభ్యులు**
- **మూడు విడతల్లో గెలుపొందిన వారికి 45 రోజుల గడువుసరైన లెక్కలు సమర్పించకపోతే పదవికి గండం..**



**మంథని, జనవరి 11(డిడి 9 వార్త):**

గ్రామాల్లో కొత్త పంచాయతీల పాలకవర్గం కొలువుదీరింది. గత నెల డిసెంబరు 11, 14, 17 తేదీల్లో మూడు విడుతల్లో ఎన్నికలు జరిగాయి. ఎక్కడా ఏ చిన్న లోటుపాట్లు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. గ్రామాల్లో ఎన్నికైన నూతన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఇప్పటికే పదవీ ప్రమాణ స్వీకారం చేసి పాలన సాగిస్తున్నారు. ఆయితే, ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థులు ఎంత ఖర్చు చేశారో వివరాలు తెలపాలంటూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు జరిగిన రోజు నుంచి 45 రోజుల్లో లెక్కల వివరాలు సమగ్రంగా ఇవ్వాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు సతమతమవుతున్నారు. వివరాలు ఎలా ఇవ్వాలోననే ఆందోళనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. లెక్కకు మించి ఖర్చు చేసిన అభ్యర్థులు ఏమివ్వాలో.. ఎలా ఇవ్వాలో అని తలలు పట్టుకుంటున్నట్లు తెలుస్తోంది.

**అసలు ఖర్చు ఎంతంటే..**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొంత మేరకే ఖర్చు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. 5వేలకు పైబడిన జనాభా ఉన్న పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థి రూ.2.50లక్షలు, వార్డు సభ్యులు రూ.50వేలు, 5వేల లోపు జనాభా ఉన్న పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థి రూ.1.50 లక్షలు, వార్డు సభ్యులు రూ.30వేలు మాత్రమే ఖర్చు చేయాలనే నిబంధన ఉంది. కానీ, ఈ నిబంధన ఏ పంచాయతీలో అమలైన పరిస్థితి లేదనే చర్చ జరుగుతోంది. మేజర్ గ్రామ పంచాయతీల్లో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు సైతం ఖర్చు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక వార్డు సభ్యులు సుమారు రూ.లక్ష నుంచి రూ.3 లక్షల మేర ఖర్చు చేశారనే విమర్శలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో ఖర్చుల వివరాలు నిబంధనల ప్రకారం ఎలా సర్దాలా అని పోటీలో గెలిచిన సర్పంచ్, వార్డు సభ్యులు ఆలోచనలో పడ్డట్లుగా తెలుస్తోంది. నిబంధనల ప్రకారం కాకి లెక్కలు సమర్పించి మమ అనిపించాలనే ప్రయత్నంలో కొత్త పాలకవర్గం ఆలోచన చేస్తున్నట్లు తీవ్ర చర్చ జరుగుతోంది.

**సమీపిస్తున్న గడువు..**

ఎన్నికల్లో ఖర్చు చేసిన వివరాలు సమర్పించేందుకు గడువు సమీపిస్తోంది. రాష్ట్రంలో మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో.. భాగంగా కేవలం 45 రోజుల గడువును ఎన్నికల సంఘం విధించింది. ఈ గడువు లోపే వివరాలు ఆయా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలి. తొలి విడతలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు జనవరి 24వ తేదీ లోపు, రెండో విడతలో గెలుపొందిన వారు 27వ తేదీ లోపు, 3వ విడతలో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు జనవరి 30వ తేదీలోగా వివరాలు అందించాలని ఎన్నికల సంఘం జిల్లాల ఎన్నికల అధికారితో పాటు ఆయా మండలాల ఎంపీడీవోలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయా మండలాల ఎంపీడీవోలు గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులకు నోటీసులు పంపినట్లు తెలిసింది. మొత్తంగా గెలుపొందిన అభ్యర్థులు ఈ నెలాఖరులోగా వారి ఖర్చుల వివరాలు లెక్కలతో సహా సమర్పించాల్సి ఉంటుంది.

**అలసత్వం వహిస్తే అనర్హత వేటే..**

ఎన్నికల్లో పోటీ చేశాం.. గెలుపొందాం.. ఇంకేం అవుతదిలే అనుకుంటే పొరపాటే.. ప్రతీ ఒక్కరి వివరాల సేకరణను ఎన్నికల సంఘం పరిశీలిస్తుందని అధికారులు అంటున్నారు. అయితే, ఈ విషయంలో గెలుపొందిన అభ్యర్థులు అలసత్వం వహించి సకాలంలో వివరాలు సమర్పించకపోతే అనర్హత వేటు పడనున్నట్లుగా అధికారులు చెబుతున్నారు. మరోవైపు ఎన్నికల్లో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు సైతం వారి ఖర్చుల వివరాలు సమర్పించాలి. లేదంటే వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఉండదు. మూడేళ్ల పాటు వారంతా పోటీకి అనర్హులవుతారని అధికారులు వెల్లడించారు. కాగా, ఇప్పటికే గెలుపొందిన ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో పాటు ఓటమి చెందిన అభ్యర్థులకు సంబంధిత మండలాల ఎంపీడీవోల నుంచి నోటీసులు సైతం వెళ్లాయి.



# సీ2 క్వార్టర్లలో మురుగునీరు పోవడానికి డ్రైనేజీ నిర్మించండి

**మంథని, జనవరి 11(డిడి 9 వార్త);**

సెంటినరీ కాలనీ లోని సీ2 క్వార్టర్లలో మురుగునీరు/మురికి నీరు పోవడానికి డ్రైనేజీ నిర్మించలని ఆర్జీ3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ కు రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు వినతి పత్రం అందజేశారు. సెంటినరికాలనీ సీ2 క్వార్టర్లలో మురుగునీరు పోవడానికి డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని ఆమె తెలిపారు. మా గ్రామమైన రత్నాపూర్ పరిధిలో సింగరేణి సి2 క్వార్టర్స్ ఉన్నాయి. వీటికి సంబంధించి మురికి నీరు / మురుగు నీరు అంతా ప్రెస్ క్లబ్ వెనుకవైపు చేరి భారీగా నిల్వ ఉంటుంది. ఈ మధ్య కాలంలో జిల్లా కలెక్టర్ కూడా పరిశీలించడం జరిగింది. అదే విధంగా సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు తాత్కాలికంగా ఈ నీరు పైపులు వేసి జనరేటర్ ద్వారా తొలగించారు. ఈ మురుగునీరు / మురికినీరు బయటకు వెళ్లడానికి ప్రత్యేక డ్రైనేజీ నిర్మించాలనీ కోరుతున్నాం.



# ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్‌కు నిధుల సిఫార్సు

**మంథని, జనవరి 10, 2026:**

ముత్తారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్యుల చిరకాల కోరికైన వాసవి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ను వాసవి ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. సంఘం ప్రతినిధుల విజ్ఞప్తిపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి, తక్షణమే నిధుల మంజూరు ప్రక్రియ చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ (సిఫార్సు) చేశారు.

ఈ సందర్భంగా ముత్తారం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల విన్నపాన్ని మన్నించి వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు కు, అలాగే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో మండలంలోని ఆర్యవైశ్య కుటుంబాలకు విశేషమైన మేలు చేకూరుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అధ్యక్షుడు గడ్డం శ్రీధర్, ఉపాధ్యక్షుడు లింగ ఉమాశంకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గౌరిశెట్టి సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జరిగిన ముగ్గుల పోటీలు..

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ ఏనిక. శ్వేత.**
- **ఇటువంటి కార్యక్రమాల ద్వారా మన ప్రాచీన సంస్కృతి,సంప్రదాయాలను కొనసాగించేందుకు వీలుంటుంది..**
- **మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు**

**మణుగూరు. జనవరి 11 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం గ్రామపంచాయతీ పరిధిలో గల ద్వారక వీధి నందు ఆదివారం నాడు సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడు కూడా ద్వారక వీధి వాసులందరూ కలిసి సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారకా వీధి సభ్యులే కాకుండా కూనవరం గ్రామ పంచాయతీ లోని ఆడపడుచులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఏనిక. శ్వేత మాట్లాడుతూ .."పరిశుభ్రత,అలంకరణల మేళవింపే ముగ్గులు" అని,ఇటువంటి పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికిరావడానికి అవకాశం ఉంటుంది అని ఆమె తెలిపారు.పట్టణీకరణ నేపథ్యంలో అపార్ట్మెంట్ ల సంస్కృతి పెరిగిన తర్వాత భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలు నానాటికీ కనుమరుగవుతున్నాయి అని ఆమె అన్నారు. నేటి యువతరం కూడా మన ప్రాచీన సంస్కృతి,సంప్రదాయాలను కొనసాగించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని ఆమె వివరించారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రదానం చేశారు.

అనంతరం కూనవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఏనిక. శ్వేతను, ఉప సర్పంచ్ కోటం.మనోజ్, వార్డు సభ్యులు మిడిదొడ్ల.లోకేష్, ఎనిక. వంశీకృష్ణ లను ద్వారక వీధి వాసులు మరియు సత్తన్న సార్, లోక నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ద్వారక వీధి వాసులు నరసింహరాజు,భాస్కరరావు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.









## కోమటిపల్లి గ్రామంలో పాడైపోయిన పబ్లిక్ టాపులు

# పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

**మంగపేట. జనవరి 09డీడీ9వార్త**

కోమటిపల్లి గ్రామంలో నెలల తరబడి పబ్లిక్ టాపులు పాడైపోయి ఉండడంతో గ్రామస్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ, దీనిపై చర్యలు తీసుకోవాల్సిన పంచాయతీ కార్యదర్శి పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీల్లో ఉన్న తాగునీటి టాపులు పనిచేయకపోవడంతో మహిళలు, వృద్ధులు, పిల్లలు దూరప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమస్యను పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి స్పందన లేకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

ఇది ప్రభుత్వ ప్రాథమిక సేవలపై ఉన్న బాధ్యతలను పూర్తిగా విస్మరించినట్లే అని గ్రామస్తులు అంటున్నారు. తక్షణమే పబ్లిక్ టాపుల మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరాను పునరుద్ధరించకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

కోమటిపల్లి గ్రామ ప్రజలు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా నూకల రామచంద్ర రెడ్డి జయంతి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి11:**



మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీకి దిక్సూచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి నూకల రామచంద్ర రెడ్డి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు డా.ఉమా మురళీ నాయక్.. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూకల రామచంద్ర రెడ్డి కాంగ్రెస్ పార్టీకి దిక్సూచిగా నిలిచిన మహానాయకుడని గుర్తుచేశారు. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన ఆయన, మంత్రిగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. పేదలు, రైతులు, కార్మిక వర్గాలసంక్షేమం కోసం ,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం.ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు. ఎస్టీ రిజర్వేషన్ సాధన రాంచంద్రారెడ్డి సొంతం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ వెంట మహబూబాబాద్ పట్టణ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో ఎన్నికల్లో సిపిఐ(ఎం) పోటీ

- **సమస్యలపై పోరాడే సిపిఐ(ఎం)ను ఆదరించండి**
- **సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**



**వైరా, జనవరి 10,డిడి9వార్త :**

మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) పార్టీ పోటీ చేస్తుందని, రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో వైరా మున్సిపాలిటీలో సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం కోరారు. వైరా పట్టణ సిపిఐ(ఎం) సుందరయ్య నగర్ 1, సుందరయ్య నగర్2, మహిళా శాఖల పరిధిలోని పార్టీ సభ్యులు, ముఖ్యుల జనరల్ బాడీ సమావేశం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో పట్టణ నాయకులు గుడిమెట్ల మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల మీద పోరాడే సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీలో జరిగిన అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో సిపిఎం కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ఇంటి పన్నులు తగ్గించాలని, అన్ని వార్డులలో డ్రైనేజీ, వీధి లైట్లు, అంతర్గత రోడ్లు తదితర స్థానిక సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు గుడిమెట్ల రజిత, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, భూక్యా విజయ, మాడపాటి సుజాత, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, మందడపు రామారావు, బండారు రామారావు, సంక్రాంతి భాస్కర రావు, మాదినేని శ్రీనివాసరావు, మాడపాటి వెంకటేశ్వరరావు, మాడపాటి రామారావు, దోసపాటి పుల్లయ్య, పూనాటి సూరయ్య తదితరులు పాల్గొన్నారు



## పోరాట యోధుడు వడ్డే ఓబన్న జయంతి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి11:**

సంచార జాతుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు వడ్డే ఓబన్న అని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒడ్డే ఓబన్న 219 వ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు,డిపిఆర్ఓ పి.రాజేంద్ర ప్రసాద్, కలెక్టరేట్ప రిపాలన అధికారి పవన్ కుమార్, వడ్డెర కుల సంఘాల ప్రతినిధులతో కలిసి ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఒడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా, సంచార జాతులకు న్యాయకత్వం వహించాడని, గెరిల్లా యుద్ధ పద్దతిలో పోరాటం చేశాడన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర కమ్యూనిటీ అధ్యక్షులు సంపంగి రామ చంద్రు, పట్టణ అధ్యక్షులు వలపు అశోక్, బోసు ఉపేందర్, మిర్యాల మల్లికార్జున్, సంపంగి రవి, బోస్ నరసింహ, కార్యాలయ సిబ్బంది ఏ.రవీందర్, జి.శ్రీనివాస్, కె.శ్రీకర్, వి.శివ కుమార్, హాస్టల్ వార్డెన్లు, నాల్గవ తరగతి సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎంను కలిసిన రామగుండం సీపీ

- **గోదావరిఖనిలో అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా భేటీ**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి11 (డిడి9 వార్త):**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ గోదావరిఖనిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ల పంపిణీ, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, కార్పొరేషన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, వరద బాధితులు, ట్రాన్స్‌జెండర్లకు ఇంటి స్థలాల ప్రొసీడింగ్లు, సింగరేణి నిర్వాసితులకు పట్టాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా గోదావరిఖనికి చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పరిశ్రమలు, ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , దేవాదాయ మరియు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ , సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణ చర్యలపై ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

# సమాజ సేవలో యువతరం

- ప్రేమేలక్ష్యం-సేవే మార్గంలో నడుస్తున్న ఇరుగు నవీన్ కుమార్
- తన మిత్రులతో ఆశ్రయ సేవా సంస్థ ద్వారా పలు సేవాకార్యక్రమాలు
- తలసేమియా చిన్నారుల కొరకు రక్తదాన శిభిరాల నిర్వహణ
- అభాగ్యులకు అండగా దుప్పట్లు,అన్నదానం పంపిణీ
- నవీన్ తన మిత్ర బృందం సేవలను అభినందిస్తున్న అధికారులు,ప్రజాప్రతినిధులు







**బోనకల్,జనవరి11,(డీడీ9 వార్త):**
సొంత లాభం కొంతమానుకుని పొరుగువానికి సాయపడవోరు...దేశమంటే మట్టికాదోరు దేశమంటే మనుషులోరు... అన్న గురజాడ కవితను నేటి యువతరం నరనరాల్లో జీర్ణించుకుంటోంది. ఆపద సమయంలో తాము అనుభవించిన వేదన, తమ కుటుంబ నేపథ్యం, సామాజిక పరిస్థితులు చూసి చలించిపోయి తమలా మరొకరు బాధపడ కూడదనే దృఢ సంకల్పంతో చేయిచేయి కలుపుతోంది నేటి యువత. అందులో భాగంగా ప్రతి గ్రామంలో స్వచ్ఛంద సంస్థలుగా ఏర్పడి ఆపద అంటే సరే పద అంటూ ఆర్తులకు అండగా నిలుస్తున్నారు. కష్టం వచ్చిందని తెలిస్తే కన్నీరు కారుస్తూ కూర్చోకుండా చేయి చేయి కలిపి ఆ కష్టానికే కన్నీరు తెప్పిస్తున్నారు.

**సేవా కార్యక్రమాల్లో కీలకపాత్ర :**
ఇటీవల కాలంలో ఎక్కడ ఎటువంటి సంఘటన జరిగినా,ఎవరు ఆపదలో ఉన్నారని తెలిసినా వారికి అండగా నిలిచేందుకు స్వచ్ఛంద సంస్థలు సిద్ధంగా ఉంటున్నాయి. ప్రతి గ్రామంలోనూ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఉంటూ తమ పరిధిలో ఉన్న సమాచారం సంస్థకు తెలియజేస్తున్నారు.సరిగ్గా అలాంటి వారిలో ఒకడు మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఇరుగు లెనిన్‌విమల దంపతుల కుమారుడు ఇరుగ్ నవీన్ కుమార్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురు మన్నలను పొందుతున్నారు,సమాజంలో రక్తహీనతతో(తలసేమియా)తో బాధపడుతున్న చిన్నారుల యొక్క పరిస్థితులు చూసి తాను సేవా రంగం వైపు అడుగులు వేసినట్లు తెలిపారు,ఖమ్మంలో 2018లో డిగ్రీ చదువు పూర్తి అయిన తరువాత కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ కి వెళ్తున్న క్రమంలో నిత్యం రోడ్ల వెంట యాచకులను చూసి రోజు వీళ్ళకి అన్నం,బట్టలు ఎవరు అందిస్తారు,వీరి జీవన విధానం ఎలా ఆలోచిస్తున్న క్రమంలో తన మిత్రుల సహకారంతో వారికి బట్టలు పండ్లు పంపిణీ చేశారు,ఆ కార్యక్రమం చేశాక పలువురు వారిని అభినందించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా మరెన్నో చేయాలని ప్రోత్సహించారు,ఒక సంస్థగా ఏర్పడేందుకు తన తోటి వికాస్ డిగ్రీ కళాశాల మిత్రులు అందరూ ఒక అభిప్రాయంతో వికాస్ విద్యార్థి స్వచ్ఛంద సంస్థగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు,రక్తదాన శిబిరాలు,అన్నదాన కార్యక్రమాలు,దుప్పట్లు పంపిణీ, విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ తదితర కార్యక్రమాలు చేస్తూ వచ్చారు,అనంతరం స్వయంగా ఆశ్రయ సేవా సొసైటీ స్థాపించి దాని ద్వారా తమ సేవా కార్యక్రమాలు నేటి వరకు కొనసాగిస్తు వస్తున్నారు.

ప్రదానంగా తలసేమియా చిన్నారుల కొరకు ప్రభుత్వ హాస్పిటల్ లోని రోగుల కొరకు తన మిత్రుల సహకారం తో ప్రతి నెల అనేక చోట్ల రక్తదాన శిబిరాలు,సేవా కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తూ ఆర్తులు, అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు,

**రక్తదానంపై అపోహలు తొలగిస్తూ:**
గతంలో ఒక మనిషి ప్రాణాపాయ స్థితిలో ఉండి రక్తం అవసరమైనప్పుడు రక్తదాత పక్కనే ఉన్నా రక్తం ఇచ్చేందుకు ముందుకు వచ్చేవారు కాదు. తాము రక్తం ఇస్తే తాము అనారోగ్యానికి గురవుతామని,రక్త దానం అనేది మంచి పద్ధతి కాదనే అపోహ అప్పట్లో వారిలో బలంగా నాటుకుపోయింది.కానీ ప్రస్తుతం పరిస్థితి మారింది. స్వచ్ఛంద సంస్థలు, సామాజిక స్పృహ మెండుగా ఉన్న యువతరం విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు.ఏ ఆస్పత్రిలో రక్తం కోసం రోగులు ఎదురు చూస్తున్నారని తెలిసినా వెంటనే అక్కడికి వెళ్లి సంస్థ తరపునుంచి రక్తదానం చేస్తున్నారు.గ్రామాల్లో రక్తదానంపై ఉన్న అపోహలు తొలగించి,రక్తదానం చేయాలని నవీన్ కుమార్ అతని స్నేహితులు యువతని ప్రోత్సహిస్తున్నారు. ఇలా రక్తదానం చేయడం ద్వారా రక్తం కోసం ఎదురు చూస్తున్న కొన్ని వందల మంది తల సేమియా వ్యాధితో పడుతున్న చిన్నారులకు జీవం పోస్తున్నారు,

సేవా కార్యక్రమాల్లో నేటి యువతరం పాత్ర నభూతో నభవిష్యత్ అనేలా సాగుతోంది.కొన్ని కన్నీటి గాథల నుంచి పుట్టిన ఆలోచన.. నవీన్ 2018లో డిగ్రీ చదివినప్పుడు చూసిన సంఘటనలు ఒక చిన్నారికి సరైన సమయంలో రక్తం అందక వారి తల్లితండ్రులు పడ్డ బాధను స్వయంగా చూసి రక్త దానం చేసి పాపా ప్రాణాలు కాపాడండతో మొదలైన కార్యక్రమం తన తోటి వారితో ఒక సంస్థగా ఏర్పడితే ఎంతో మందికి అండగా నిలవచ్చనే ఆలోచన ఏర్పడిన అశ్రయ సేవా సంస్థ ద్వారా నేటి వరకు పలువురికి వృద్ధులకు చిన్నారులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగుతున్నారు....:

**కరోనా కష్ట కాలంలో**
కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల్లో గల వృద్ధులు వికలాంగులకు తన మిత్రుల సహకారంతో వారికి నిత్యవసర సరుకులు అందజేసి ఆసరాగా నిలిచారు.

**రాజకీయంగా రాణిస్తూ:**
మొదటి నుండి రాజకీయ కుటుంబ నేపథ్యం తన తండ్రి నాన్న ఇరుగు లెనిన్ నుండి రాజకీయ భావాలకు బాల్య దశ నుండి అలవరచుకుని చిన్ననాటి నుండి మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి వీరాభిమానిగా , కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా విద్యారంగ సమస్యలపై పోరాడుతూ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన కర్తవ్యాలను పాటిస్తు వస్తున్నాడు.

**ఇష్టమైన రాజకీయ నాయకులు:**
డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి,వంగవీటి మోహన రంగా మల్లు భట్టి విక్రమార్క,పైడిపల్లి కిషోర్ కుమార్ లు తనకి ఇష్టమైన రాజకీయా నాయలన్నారు.

**ప్రధాన లక్ష్యం:**
1.రాజకియాలకు అతీతంగా నిరంతరం ప్రజా శ్రేయస్సు కొరకు పని చేయడం.2.అనేక మందికి రక్తదానం గురించి అవగాహన కల్పించి,రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ రక్తాన్ని తలసేమియా చిన్నారులకు రోగులకు,గర్భిణీ స్త్రీలకు అందించడం.3.సేవా రంగం, రాజకీయ రంగంలో నిబద్ధత కలిగిన వ్యక్తిగా నడుచుకోవడం తన ప్రధాన లక్ష్యమని ఆశ్రయ సేవా సంస్థ నిర్వాహకులు ఇరుగు నవీన్ కుమార్ డీడీ9 వార్తతో తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందు ముందు మరిన్ని చేసి సమాజ సేవలో తన వంతు పాత్ర పోషించాలని పలువురు కోరుకుంటున్నారు...



## వైరా పట్టణంలో ఇంటింటికి సిపిఐ(ఎం)

**వైరా, జనవరి 10,డిడి9 వార్త :**
పట్టణంలో విస్తృతంగా ఇంటింటికి సిపిఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వైరా పట్టణ సిపిఐ(ఎం) సుందరయ్య నగర్ 2 శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ లో ఇంటింటికి సిపిఐ(ఎం) కార్యక్రమాన్ని పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రారంభించారు. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ స్థానిక సమస్యలను తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, సీనియర్ నాయకులు పారుపల్లి చంద్రశేఖర్ బాబు, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, షేక్ నాగుల్ పాషా, కొంగర సుధాకర్, తోట కృష్ణవేణి, రుద్రాక్షుల నరసింహ చారి, భూక్యా విజయ, మాడపాటి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆర్జీవన్ బ్రాంచ్ 9వ మహాసభలు ఘనంగా నిర్వహణ

- సింగరేణి బొగ్గు బ్లాకుల రక్షణకు పోరాటం తప్పదు – రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి



**పెద్దపల్లి బ్యూరో, జనవరి11 (డిడి9 వార్త):**
సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆర్జీవన్ బ్రాంచ్ 9వ మహాసభలు వోడ్నాల రాజమల్లు నగర్‌లోని జి. సదయ్య ప్రాంగణం, శ్రామిక భవన్ సిఐటియు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అమరవీరుల జెండా ఆవిష్కరణతో మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎరవల్లి ముత్యం రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ..., కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించకుండా ఈవేలం ద్వారా ప్రైవేటు సంస్థలకు అమ్మేస్తోందని తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఈ చర్యలకు కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇస్తోందని ఆరోపించారు. సింగరేణి బొగ్గు బ్లాకులను కాపాడుకోవడానికి, కొత్త లేబర్ కోడ్స్ రద్దు కోసం ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో లేబర్ కోడ్స్ అమలుపై కేరళ తరహాలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి తమ చిత్తశుద్ధిని నిరూపించాలన్నారు. రెండేళ్ల సర్వీసు పూర్తయ్యే ముందు మెడికల్ బోర్డుకు పెట్టాలని చెప్పి, రిటైర్మెంట్‌కు దగ్గరపడుతున్నా ఇప్పటివరకు పిలవకపోవడం వల్ల అబ్సెంటిజం పెరుగుతోందని తెలిపారు. గుర్తింపు సంఘం 150 మస్టర్లు చేయని కార్మికులపై ఇంక్రిమెంట్ల కటింగ్, డిస్మిసల్స్ ఆపినట్లు చెప్పినా ఇప్పటివరకు స్పష్టమైన సర్క్యులర్ ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ఓడి మస్టరు ఇవ్వక నష్టపోయారని, త్వరలో మున్సిపల్ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఇప్పటికైనా ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు ఓడి మస్టరు ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మేదరి సారయ్య, తోట నరహరిరావు, ఉపాధ్యక్షులు ఎస్‌కే గౌస్, సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, ఆసరి మహేష్, దాసరి సురేష్, పుప్పాల శ్రీనివాసరావు, పెద్దపల్లి శశికిరణ్, అనబోయిన శంకరన్న, వంగల శివరాం రెడ్డి, జంగాపల్లి మల్లేష్, ఈద వెంకటేశ్వర్లు, పెనుమల్ల శ్రీనివాస్‌తో పాటు బ్రాంచ్‌కు చెందిన 80 మంది సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన మజీద్ ప్రారంభోత్సవ కార్యక్రమం

- ధార్మిక బహిరంగ సభలో పాల్గొన్న ముస్లిం ఐక్య సంఘ మత పెద్దలు
- విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- ముస్లిం ఐక్య సంఘం మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా





**బోనకల్,జవనరి11,(డీడీ9 వార్త):**
ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు షేక్ మౌలానా ముజాహిద్ మరియు షేక్ హుస్సేన్ సాహెబ్ గార్ల ఆధ్వర్యంలో ముష్టికుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన మస్జిద్ ప్రారంభోత్సవ సందర్భంగా నిర్వహించిన ధార్మిక బహిరంగ సభ పూర్తిస్థాయిలో విజయవంత అయినదని మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా అన్నారు. ఈ ధార్మిక సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన హజరత్ మౌలానా రిజ్వా నుద్దీన్ సాహెబ్ మారుఫి, షేకుల్ హదీస్ జామియా ఇస్లామియా ఇషాతుల్ ఉలూమ్ అక్కల్కోవామహారాష్ట్ర మాట్లాడుతూ ఇస్లాంలో మసీద్ ప్రాముఖ్యతను వివరిస్తూ , వారి తల్లిదండ్రులు పేరున మసీద్ నిర్మాణం చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ గారిని ప్రశంసించారు. మరొక అతిథి తెలుగు ప్రసంగికులు హజరత్ మౌలానా అబ్దుల్ ముస్తాన్ సాహెబ్, నాజిన్ జామియా అతి కుర్రహ్మాన్ లిల్ బనాత్ అమరావతి ఏపీ మాట్లాడుతూ మజీద్ ముస్లింల సామూహిక బాధ్యతల గురించి వివరిస్తూ ముస్లిం ఐక్య సంఘం చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ గౌసుద్దీన్, సెంట్రల్ కమిటీ సభ్యులు షేక్ జానీ మియా మజీద్ కమిటీ సభ్యులు షరీఫ్, మండల కమిటీ సభ్యులు షాజహాన్, రఫీ, డాక్టర్ హసన్, చాంద్ సాహెబ్,ముస్తఫా, షైన్ స్కూల్ డైరెక్టర్ లాల్ మహమ్మద్ , శుకుర్ ఇబ్రాహీం, తదిరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆవిర్భావ దినోత్సవం

- జెండా ఆవిష్కరించిన వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ రెడ్డి
- జాతి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ముర్ల రమేష్ రెడ్డి



**భద్రాచలం, జనవరి 11 ( డిడి9 వార్త )**
ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భద్రాచలం పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జెండాను వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంఘం ఆవిర్భావం నుంచి నిరంతరం కొండరెడ్ల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. భవిష్యత్తులో జాతి అభివృద్ధి కోసం కొండరెడ్లు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివాసుల హక్కులు, చట్టాల అమలులో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. కొండరెడ్లకు విద్య, ఉద్యోగ రంగాల్లో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని, ఇందుకు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. ప్రభుత్వ విధానాలు ఆదివాసుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని అమలు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కథల రామిరెడ్డి, చిప్పల కొమ్మిరెడ్డి, వేట్ల ముత్యాలరెడ్డి, బొల్లు వెంకటేశ్వర రెడ్డి, గుఋగుంట్ల బాబురెడ్డి, ముర్ల కనకారెడ్డి, సూట్రు రామరావు రెడ్డి, రాజిరెడ్డి, పూసుకుంట సర్పంచ్ రాజరెడ్డి, రెడ్డిగూడెం ఉపసర్పంచ్ ఉమ్మలా దుర్గారెడ్డి, నడపల సోమరాజురెడ్డి, వేట్ల శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులకు 'రెడ్ క్రాస్' అండ

- మారుమూల గ్రామాల్లో రగ్గులు, టార్పాలిన్ల పంపిణీ
- గవర్నర్ ఆదేశాలతో 250 కుటుంబాలకు అండ
- రెడ్ క్రాస్ సేవలు మరువలేనివి: సీఐ రాజు వర్మ

**చర్ల, జనవరి 11 (డిడి9 వార్త)**
ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని చర్ల సీఐ రాజు వర్మ కొనియాడారు. ఆదివారం చర్ల మండలంలోని చెన్నాపురం, యర్రంపాడు, గోరుకొండ, రాళ్లగడ్డ వంటి అటవీ ప్రాంత గ్రామాల్లో రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో భారీ సహాయక కార్యక్రమం నిర్వహించారు.

**గవర్నర్ చొరవతో అందిన సాయం**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆదేశాల మేరకు, రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ ద్వారా గిరిజనుల సంక్షేమం కోసం ఈ సామగ్రిని పంపిణీ చేశారు. సుమారు 5 లక్షల రూపాయల విలువైన రగ్గులు, టార్పాలిన్లు, దుస్తులను మొత్తం 250 కుటుంబాలకు అందజేసినట్లు జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రాజు వర్మ మాట్లాడుతూ, చలి తీవ్రత ఎక్కువగా ఉండే ఏజెన్సీ గ్రామాల్లో గిరిజనులకు రగ్గులు, టార్పాలిన్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఏఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీరాములు, అభయ ఫౌండేషన్ సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు వై. సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, డాక్టర్ వేముల కామేశ్వరరావు, ఎస్ఐ నర్సిరెడ్డితో పాటు స్థానిక సర్పంచ్ మడకం నంద, ముసికి సోమయ్య, ఎట్టి చిన్ని, ముసికి రాజయ్య పాల్గొన్నారు. మారుతీ నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద కార్యకర్తలు పంపిణీలో సహాయం అందించారు. తమకు అండగా నిలిచిన రెడ్ క్రాస్ సొసైటీకి గిరిజనులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.






# బి.ఎం.ఎస్ ఆటో యూనియన్ మండల కమిటీ ఎన్నిక..

- మండల అధ్యక్షుడుగా తాడిశెట్టి రాజన్న..

**జనవరి 11 డిడి9 వార్త వెంకటాపురం.**
వెంకటాపురం మండలంలోని వ్యవసాయ మార్కెట్ గోడం నందు ఆదివారం భారతీయ మజ్దూర్ సంగ్ ( B.M.S) ఆటో యూనియన్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన ప్రెసిడెంట్ మరియు యూనియన్ మండల కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. తాడిచెట్టు రాజన్నను ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా గౌరవ అధ్యక్షులుగా మద్దుకూరు అనిల్, వైస్ ప్రెసిడెంట్ గా జలిగింపల లక్ష్మీపతిని, కోశాధికారిగా దుర్గం మల్లేష్, సెక్రటరీగా బొల్లికొండ దేవేందర్, కార్యవర్గ సభ్యులుగా చావా వెంకటేష్, ఎస్ రమేష్, చెన్నం రమేష్, కొడాలి సత్యం, సోయం రాంబాబుని ఎన్నుకోవడం జరిగింది. నూతన ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన తాడిచెట్టు రాజన్న మాట్లాడుతూ.. సంఘంలోని ఆటో యూనియన్ కార్మికులకు ఎటువంటి సమస్యలు వచ్చిన తన ముందు ఉండి సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని, ఆటో యూనియన్ సభ్యులు అందరూ బాధ్యతతో మెలగాలని, యూనియన్ కి మంచి పేరు తేవాలని.. ఆయన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆటోడ్రైవర్లు, యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# గ్రామ అభివృద్ధిలో యువత తమవంతు పాత్ర పోషించాలి

- యువ ఎన్నారై భాగం రాకేష్
- వీధిలైట్లు వితరణ చేసిన భాగం ఫౌండేషన్

**బోనకల్,జవనరి11,(డీడీ9 వార్త):**
భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు,ఎన్ఆర్ఐ భాగం రాకేష్ తమ సేవా కార్యక్రమాలలో భాగంగా 12 వేల రూపాయల విలువ చేసే వీధిలైట్లను ఆదివారం రాయన్నపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కర్నాటి రామకోటేశ్వరరావు కి వితరణగా అందజేశారు. ఇటీవల15 వేల రూపాయల విలువ చేసే వీధిలైట్లను గోవిందాపురం గ్రామ దేవాలయాలలో అమర్చేందుకు వితరణగా ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ నూతన సర్పంచ్,పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రామాలలో యువత పలువురికి ఆదర్శంగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు,మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్,చావా నాగేశ్వరరావు,ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ, కావూరి వెంకటరావు, పూర్ణచంద్,మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, గోవిందాపురం ఏ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాగం పాపారావు, మరుపల్లి ప్రేమ్ కుమార్, ఇసరం గోపి, తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**భూపాలపల్లి జనవరి 11 ( డిడి 9 వార్త )**

జిల్లా కేంద్రం లోని హైటెక్ కాలనీలో పోచమ్మ దేవాలయ నిర్మాణ పనులకు ఆదివారం నాడు స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ రావ్ భూమి పూజ నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి అయిదు లక్షలు కేటాయించిన ఆయన కాలనీ వాసుల కోరిక మేరకు మరో అయిదు లక్షలు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీవాసులతో సమావేశం అయిన ఎమ్మెల్యే కాలనీలో ఉన్న పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా మిగిలిపోయిన మూడవ లైన్ రోడ్డుతో పాటు అన్ని అడ్డ రోడ్లకు నిధులు కేటాయించి సీసీ రోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలోని పార్కు అభివృద్ధి విషయంలో మున్సిపల్ అధికారులతో మాట్లాడి, పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఎమ్మెల్యే కాలనీపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ పట్ల కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు తో పాటు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ లను కాలనీవాసులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పద్మ శాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సతీష్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేవన్, జిల్లా నాయకులు పిప్పాల రాజేందర్, అప్పం కిషన్ లతో తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## రేషన్ షాప్ ప్రారంభం

**భూపాలపల్లి జనవరి 11 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 9వ వార్డు మహబూబ్‌పల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాప్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.మహబూబ్‌పల్లి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నూతన రేషన్ షాప్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇకపై ఈ గ్రామ ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమకు అవసరమైన నిత్యావసర సరుకులను సులభంగా పొందవచ్చన్నారు. పేద ప్రజలకు రేషన్ సరుకులు సకాలంలో, పారదర్శకంగా అందేలా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఆయన అన్నారు.

## ప్రజల జీవన ప్రమాణాల పెంపే ప్రభుత్వ లక్ష్యం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- **రామగుండంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన – డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ**






**పెద్దపల్లి బ్యూరో, జనవరి 11 (డిడి9 వార్త):**

ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం రామగుండంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీ చేశారు.

డిప్యూటీ సీఎంతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు హర్క వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నగరంలోని వివిధ డివిజన్లలో రూ.80.52 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, టీయూఎఫ్ఐడీ ద్వారా రూ.88.90 కోట్లతో త్రాగునీటి పైప్‌లైన్ నిర్మాణం, ఆర్&బీ శాఖ ద్వారా రూ.6.5 కోట్ల విలువైన పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం 633 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను, 494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.రామగుండం జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... పేదల ఆత్మగౌరవంతో కూడిన జీవనమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. 96 లక్షల కుటుంబాలకు ప్రతి నెలా రేషన్ ద్వారా సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర క్యాబినెట్ రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి ఆమోదం తెలిపిందని వెల్లడించారు. సింగరేణి కార్మికులు, జెన్‌కో, డిస్కం సిబ్బందితో పాటు ఐదు లక్షల ప్రభుత్వ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అమలు చేస్తామని ప్రకటించారు.

మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ... 1700కుపైగా నిరుపేద కుటుంబాలకు వివిధ పథకాల కింద ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మక్కన్ సింగ్ రాజు ఠాగూర్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠా గూర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన -గ్రామ సర్పంచులు

**పెద్దపల్లి జిల్లా, జనవరి 11 (డి డి 09 వార్త)**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో సర్పంచ్ అంగోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో మక్కన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠా గూర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ రవి నాయక్ మాట్లాడుతూ మక్కన్ సింగ్ సేవా సమితి చైర్మన్, శాసనసభ్యులు సతీమణి మనాలి ఠాగూర్ పుట్టినరోజు పర్వదినాన్ని పురస్కరించుకొని మా గ్రామల లోని ప్రజల పై ఉన్నటువంటి ప్రేమ అభిమానాలను దృష్టిలో



ఉంచుకొని మా గ్రామానికి మా మండలానికి ఎన్నో సేవలు చేస్తున్న మక్కాన్సింగ్ రాజు ఠాగూర్, సతీమణి మనాలి ఠాగూర్ కుటుంబ సభ్యులు అందరూ కూడా చల్లగా ఉండాలని రాబోయే కాలంలో మా మండలాన్ని మా గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో తప్పకుండా మా ముఖం రాజు ఠాగూర్ ను గెలిపించుకోవడమే ధ్యేయంగా మేమందరం పని చేస్తామని, మీకు ఇచ్చేటువంటి పుట్టినరోజు కానుక రాబోయే కాలంలో మా అన్నను మక్కన్ సింగ్ రాజు ఠాగూర్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామం నుండి ఎంపిటిసి,జడ్పిటిసి స్థానాలను గెలిపించుకొని మీకు బర్త్ డే గిఫ్ట్ గా ఇస్తామని వారు తెలపడం జరిగింది. మక్కాన్సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠా గూర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచులు రవి నాయక్, చంద్రారెడ్డి, దార వేణి సాయికుమార్, గద్దల ప్రమీలరాజయ్య, ఆరు ముళ్ళ మాధవి మల్లేష్, ముక్కెర మొగిలి, జాడి లోకేష్, దార వేణి జ్యోతి పరమేశ్వర్, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సేవలోనూ 'నందమూరి' మార్క్

- **టీం తారక్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ**
- **ఫ్లెక్సీలకే పరిమితం కాం.. సేవా పథంలో ముందుకు సాగుతాం**
- **టీం తారక్ భద్రాచలం**



**భద్రాచలం జనవరి 11, (డిడి9 వార్త)**

పట్టణంలోని టీం తారక్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ స్థానిక హరిత టూరిజంలో ఆదివారం ఉదయం అధ్యక్ష కార్యదర్శులు గరిమెళ్ళ సాయి, బాచినేని మణిదీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి ఎస్కె అజీమ్, గౌరవ సలహాదారులు విజ్జి గిరి రాజా కిరణ్ పాల్గొని మాట్లాడుతూ... కేవలం సినిమా విడుదలకు బ్యానర్లు మాత్రమే కట్టడం కాకుండా ఎన్టీఆర్ పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి టీం తారక్ సిద్ధంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో సైతం అనేక సేవా కార్యక్రమాలు చేపడతాం. ముఖ్యంగా బ్లడ్ క్యాంపు లాంటివి ఏర్పాటు చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడంలో టీం తారక్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీం తారక్ భద్రాచలం అధ్యక్షులు గరిమెళ్ళ సాయి, కార్యదర్శి బాచినేని మణిదీప్, బాచినేని అనిల్, అరవింద్, కర్రి విజయ్, రజక్, అభిరామ్, మణుగూరు టీం తారక్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడులను ఉపసంహరించుకోవాలి

- ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ గారి పేరు యధావిధిగా ఉంచి ఆ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- మహదేవపూర్ చేరుకున్న జీపు జాత



**మహాదేవపూర్ జనవరి 11 ( డిడి 9 వార్త )**

సి ఐ టి యూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపు జాత ఆదివారం నాడు మహాదేవపూర్ చేరుకుంది. ఎడపల్లి గ్రామ శాఖ జాతకు స్వాగతం పలికింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూమోడీ ప్రభుత్వం ఇటీవల కాలంలో పార్లమెంటులో తెచ్చిన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలను చైతన్యం చేయడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.మోడీ సర్కారు 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా చేసి కార్మిక వర్గానికి వ్యతిరేకంగా యజమానులకు అనుకూలంగా ఈ చట్టం తెచ్చి అమలుపరచటం అన్యాయం అన్నారు. దీని ఫలితంగా హైలాండ్ ఫైర్ సిస్టం, ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, కార్మికుల కనీస వేతనాలు పడిపోవడం, 12 గంటల పని విధానం అమలు చేయటం, లేబర్ అధికారులకు అధికారాలు లేకుండా చేయటం, యజమానులకు పూర్తిస్థాయి అధికారాలు ఇవ్వటం వల్ల కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఈ నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

2005లో వామపక్షాల ఆధ్వర్యంలో ఏర్పడ్డ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి వి బీ రాంజీ చట్టం తెచ్చారని, దీనితో వ్యవసాయ కూలీలకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. గతంలో 90 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇస్తే, రాష్ట్రాలు పది శాతం నిధులు చెల్లించేది, కానీ మారిన చట్టం ప్రకారం 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తే రాష్ట్రాలు 40 శాతం నిధులు భరించాలని చట్టంలో ఉంది. ఇప్పటికే జీఎస్టీ, సెస్ ల పేరుతో కేంద్ర ప్రభుత్వం నిధులను వసూలు చేసుకుని పనులన్నీ దగ్గర పెట్టుకొని రాష్ట్రాలకు ఇవ్వకుండా బలహీన పరుస్తుంది. 40 శాతం నిధులు ఉపాధి హామీకి పెట్టాలంటే రాష్ట్రాలు పెట్టలేని పరిస్థితి దీనితో ఉపాధి హామీ పథకం నిర్వీర్యమై నీరు గారి పోతుంది. యధావిధిగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం. సంవత్సరంలో 200 రోజుల పని దినాలు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యవసాయ కూలీ వ్యతిరేక విధానాల నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ఈ జాతాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ జీబు జాతకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్మకూరు శ్రీకాంత్, సిఐటియు జిల్లా నాయకుడు రాజేందర్,హరీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కూడారై ఉత్సవం

**చర్ల, జనవరి 11 (డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలోగల శ్రీ వెంకటేశ్వర స్వామి మందిరంలో ఆదివారం ధనుర్మాసం సందర్భంగా కూడారై ఉత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించారు. సూర్యుడు ధనుస్సు రాశిలోకి ప్రవేశించినప్పుడే ధనుర్మాసం ప్రారంభమవుతుందని దీనిని పురస్కరించుకొని ప్రతి ఏటా భోగీ కి ముందు కూడారై ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఈ మేరకు ఆదివారం వేకువజామున గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలను అర్చకులు కార్తికేయ నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో తిరుప్పావై గ్రంథంలోని 27వ పాశురాన్ని అర్చకులు కార్తికేయ, సుధారాణి అనుసంధానం చేశారు. ఈ సందర్భంగా కూడారై పాయసాన్ని ప్రత్యేకంగా తయారుచేసి 108 కలశాలలో స్వామికి నివేదించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంగళ వెంకటరమణ, ఎడ్ల సత్తిబాబు, బిళ్ళకంటి మల్లికార్జున రావు, మాణికరావు అశోక్, పండు, ప్రశాంత్, సరోజ, రవణ, సీత, సుమలత,ఝాన్సీ, జానకి, వరలక్ష్మి,లక్ష్మీ పాల్గొన్నారు.

# ఘనంగా ఓబన్న జయంతి వేడుకలు

**భూపాలపల్లి జనవరి 11 ( డిడి 9 వార్త )**



స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్య మైనవని జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇందిర తెలిపారు. ఆదివారం నాడు ఐడిఓసి సముదాయం లోని బిసి సంక్షేమ శాఖ కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషం గా ఉందని అన్నారు. బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు ఓబన్న అని కొనియాడారు. ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్,వడ్డెర సగం జిల్లా అధ్యక్షుడు దారంగి మంజుల, శివరాత్రి రమేష్, మిర్యాల మల్లయ్య, వడ్డెర సగం నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి స్టేడియం పక్కన రూ.19 లక్షలతో డ్రైనేజ్ నిర్మాణం

- కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**మంథని, జనవరి 11 (డిడి 9 వార్త)**

ఆర్జీ3 డివిజన్ సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం పక్కన సింగరేణి యజమాన్యం డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభించింది. రత్నాపూర్ గ్రామపంచాయతీ రాంనగర్ ప్రాంతంలోని స్టేడియం గోడను ఆనుకొని జోన్1 మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు ఈ డ్రైనేజ్ నిర్మిస్తున్నారు. తెలంగాణ చౌరస్తా నుండి జోన్1 ఆఖరి లైన్ వరకు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో తారు రోడ్డు ఉంది. ఇక జోన్1 నుండి రాంనగర్ మూలమలుపు వరకు రోడ్డు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అప్పటి,ఇప్పటి సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో రూ.10 లక్షల తో సిమెంటు రోడ్డు నిర్మాణం జరిగింది. ఈ క్రమంలో సిమెంటు రోడ్డు పక్కనుండి సింగరేణి స్టేడియం గోడ ఉండడంతో రాంనగర్ ఇతర ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరుతో ఈ ప్రాంతమంతా బురద మాయమై, చెత్తాచెదారం పేర్కొనిపోయి, పందుల సైరవిహారం తో దుర్వాసన వెదజల్లుతుంది. ఈ క్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్ టి యూసీ యూనియన్ నాయకులు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు దీంతో అప్పటి జీఎం నరేంద్ర సుధాకర్ రావు ఈ నిధులు కేటాయించారు. దీంతో ప్రస్తుత జీఎం సుంకర మధుసూదన్ ఆధ్వర్యంలో సివిల్ డీజీఎం బి. రాజేంద్రకుమార్ పర్యవేక్షణలో సూపర్వైజర్లు ఎండీ యాకూబ్ పాషా, బెల్లం శ్రీనివాస్,ఎంజీటి శ్రీనివాస్ పనులు చేయించుతున్నారు. 350 మీటర్ల దూరం వరకు నిర్మించే ఈ డ్రైనేజ్ పనులకు రూ.19 లక్షల నిధులు కేటాయించారు. 4 నెలల లోపు ఈ పనులు పూర్తి చేయాలి. ఈ డ్రైనేజ్ నిర్మాణం తో రాంనగర్ ప్రాంతంలో మురికి నీరు బయటికి వెళ్ళడానికి అనేక ఇబ్బందులు తీరిపోతాయని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మనీతేజ తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి ఆర్జీ3 యజమాన్యంకు, ఏఐటీయూసీ ఐ ఎన్ టి యు సి యూనియన్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ

# విస్తృతస్థాయి సమీక్షా సమావేశం

**మంథని, జనవరి 10 (డిడి 9 వార్త):**

మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమీక్షా సమావేశం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్ అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ రోషిని జస్వాల్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ మిట్టపల్లి వెంకటేష్ హాజరయ్యారు.

సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్‌ను గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు బలోపేతం చేయాలని, గ్రామ కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా యువజన కాంగ్రెస్ సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు.

యువజన కాంగ్రెస్ నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని విత్ ఐవైసీ యాప్‌లో అప్లోడ్ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యువజన కాంగ్రెస్‌పై ఉందని పేర్కొన్నారు.

అనంతరం మంథనిలో జరుగుతున్న శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను సందర్శించి, మైదానంలో టాస్ వేసి ఇరు జట్లకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులు బండ కిషోర్ రెడ్డి, మధుకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్, మంథని మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు పెంటరి రాజు, కమాన్పూర్ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్, రామగిరి మండల అధ్యక్షుడు అవినాష్, ముత్తారం మండల అధ్యక్షుడు వినీత్, మల్హార్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి, కాటారం మండల అధ్యక్షుడు చిటూరి మహేష్, మహాముత్తారం మండల అధ్యక్షుడు జాటోత్ వంశీ నాయక్‌తో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









## అశ్వరావుపేటపల్లెల్లో
# సంక్రాంతి పండుగ శోభ

**అశ్వరావుపేట:( డిడి9 వార్త)**

పల్లెల్లో సంకురాత్రి శోభ సంతరించుకుంది. తెల్లవారు జాము నుండే హరిదాసుల ఇళ్లలోగిల్లకు చేరి ఆట పాటలతో అలరిస్తూ బిక్షాటన చేస్తుండగా గంగిరెద్దులు వాకిల్లలోని రంగవల్లులపై చేరి ఆటలాడుతూ అలరిస్తున్నాయి. అశ్వరావుపేట మండలానికి చుట్టూ ఆంధ్ర ప్రాంతం కావడం వలన పందెం రాయుళ్లు ముందుగానే ఒక ప్రణాళిక వేసుకుంటున్నారు మరో పక్క బరిలో దిగేందుకు పందెం కోళ్లు కాలుదువ్వుతుండగా బరులు గీసిన పందెం రాయుల్లు పోటీలకు సిద్దమంటున్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకోని ప్రభుత్వం శనివారం నుండి సెలవులు ప్రకటించడంతో చదువుల కోసం ఇల్లకు దూరంగా ఉన్న విద్యార్థులు ఇళ్లకు చేరగా కొత్తగా పెళ్లయిన కూతుర్లు అల్లుల్లు ఇళ్లకు చేరుకోవడంతో ప్రతి ఇంట్లో సంక్రాంతి పండుగ వాతావరణం చోటు చేసుకుంది.

# విద్యుత్ షాక్ తో పూరిల్లు దగ్ధం

- **సంఘటన స్థలాన్ని పరిశీలించిన స్థానిక సర్పంచ్ మరియు కాంగ్రెస్ నాయకులు.**

**వాజేడు,జనవరి 11(డిడి9 వార్త):**

విద్యుత్ షాక్ తో పూరిల్లు దగ్ధం అయిన సంఘటన వాజేడు మండలం లో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా వాజేడు మండలం మురుమూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఘనపురం గ్రామానికి చెందిన కుర్సం రాజారాం, నాగమణి దంపతులు నివసిస్తున్నటువంటి పూరిగుడిసె శనివారం సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో ఎవరూ లేని సమయంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయింది. ఈ యొక్క సంఘటన ఎవరూ లేని సమయంలో జరిగింది కాబట్టి ప్రాణ నష్టం జరగలేదు.కానీ విలువైన పత్రాలు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డు భూమికి సంబంధించినటువంటి పాసు పుస్తకాలు, బట్టలు, దుప్పట్లుమరియు నిత్యవసర వస్తువులు పూర్తిగా కాలిపోయాయని దంపతులిద్దరూ విలపించారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ మడకం సుభద్ర మరియు కాంగ్రెస్ నాయకులు మల్లె దుర్గారావు దంపతులిద్దర ని ఓదార్చి జరిగిన అధికారుల దృష్టికి తీసుకువెళ్లి జరిగిన నష్టానికి నష్టపరిహారం అందించే విధంగా పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మడకం సుభద్ర,కాంగ్రెస్ నాయకులు మల్లెదుర్గరావు, చిచ్చడి రాఘవులు, చిక్కుడు వెంకటేశ్వర్లు, చిక్కుడు ముత్తయ్య, తాటి శరత్ పాల్గొన్నారు.



# ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు

- **బీసీలను చిల్లర గాళ్ళు గా చూడొద్దు**
- **చేతనైతే జాతి కి న్యాయం చేయాలి**
- **బీసీ నాయకుల ఆగ్రహం**



**మహాదేవపూర్ జనవరి11 ( డిడి 9 వార్త )**

నాయకుల మెప్పు కోసమో, ఉనికిని కాపాడుకునే ప్రయత్నమో ఏదైనకాని,బిసి ల ఆత్మగౌరవాన్ని డెబ్బతీసే విధంగా ఎవరు ప్రయత్నించినా సహించేది లేదని, చేతనైతే బిసి సమాజానికి న్యాయం చేయండి అంతేకాని బిసిలను చిల్లర గాళ్ళు అంటే చూస్తూ ఊరుకోబోమని బిసి ఐక్య వేదిక నాయకులు తీవ్రంగా హెచ్చరించారు. ఆదివారం నాడు మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడారు. ఐక్య వేదిక డివిజన్ అధ్యక్షుడు

సముద్రాల తిరుపతి మాట్లాడుతూ నిజమైన బీసీలు ఎవ్వరు చిల్లర గాళ్లు కాదని. బీసీలను చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించాడు .

కొంతమంది బీసీ నాయకులే బీసీలను "చిల్లర గాళ్లు" అని వ్యాఖ్యానించడం బాధాకరమని, ఈ మాటలు యావత్ జాతిని అన్నట్టేనని, ఇది బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు కు బిసిలపై ప్రేమే ఉంటే నిజమైన బీసీలకు న్యాయం చేయాలని,దొంగ కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించి వారి సర్టిఫికెట్లు రద్దు చేయించాలని డిమాండ్ చేశారు.

నాగుల సంతోష్ మాట్లాడుతూ

కాళేశ్వరం లో గెలిచిన వెన్నపు రెడ్డి మోహన్ రెడ్డి హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబడుతూ, కుల ధ్రువీకరణ పత్రం హైకోర్టు తీర్పు ఆధారంగా తీసుకున్నానని అంటున్న పుడు 2018లో దరఖాస్తు చేసినప్పుడు ఆ హైకోర్టు పత్రాలు ఎందుకు సమర్పించలేదని సూటిగా ప్రశ్నించారు.

మోహన్ రెడ్డి,ఆయన సతీమణి ఇద్దరూ బీసీ గాండ్ల కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకున్నారని, మరి కాళేశ్వరంలో ఉన్న మీ సామాజిక వర్గానికి ఎందుకు ఇప్పించలేదని ప్రశ్నించారు. ఇటీవల ఎవ్వరూ కొత్తగా కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకోలేదు అని అంటున్న మీరు, గత డిసెంబర్ లో రేగొండ మండలం లో గాండ్ల కుల ధ్రువీకరణ తీసుకుని కాటారం మండలం గుండ్రాత్‌పల్లిలో ఎన్నికల్లో పోటీ చేసి గెలిచింది నిజం కాదా అని, రేగొండ తహసీల్దార్ ఈమె రెడ్డి గాండ్ల కులస్తురాలని, తప్పుడు సమాచారం ఇచ్చి అధికారులను మోసం చేసి గాండ్ల కుల సర్టిఫికెట్ తీసుకున్నారని ప్రెస్ మీట్ లో చెప్పింది నిజం కాదా,

రేగొండ పోలీస్ స్టేషన్ లో తోటపల్లి సావిత్రిపై కేసు నమోదయింది నిజం కాదా అని ప్రశ్నించారు.

వెన్నంపల్లి మహేష్ మాట్లాడుతూ

ఒక బీసీ నాయకుడు బీసీలను చిల్లర గాళ్లు అనడం ఎంతవరకు సమంజసం అని, ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని అన్నారు.

ఇది కేవలం ఒక ప్రాంతీయ సమస్య కాదని, ఇది రాష్ట్రవ్యాప్త రాజకీయ, ఆర్థిక, మానవ హక్కుల సమస్య అని తెలిపారు.

2018 లో కొంతమంది అధికారుల తప్పిదం వల్ల కొందరు రెడ్డి కులస్తులకు గాండ్ల కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారని,బీసీ కమిషన్ 2010 లోనే వీరి పత్రాలు రద్దు చేయాలని స్పష్టం చేసిందని గుర్తుచేశారు.రెడ్డి గాండ్ల కులస్తులపై ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేయించి నిజ నిర్ధారణ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశం లో

బీసీ సంఘం నాయకులు బొల్లం కిషన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సేవా పథంలో 'లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం
# శ్రీరామ' నూతన కార్యవర్గం

- **వైభవంగా ప్రమాణ స్వీకార మహోత్సవం**
- **అధ్యక్షుడిగా చల్లగుళ్ళ నాగేశ్వరరావు**
- **కార్యదర్శిగా భూక్యా రంజిత్ నాయక్**
- **ఆపదలో ఉన్న వారికి రూ. 40 వేల ఆర్థిక సాయం అందజేత**



**భద్రాచలం, జనవరి 11 ( డిడి9 వార్త )**

సేవే లక్ష్యంగా, సమాజ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గం భద్రాచలం పట్టణంలో ఘనంగా ఏర్పాటైంది. పట్టణంలోని కమ్మ సేవ సమితి సత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన సభ్యులతో పాటు కార్యవర్గ సభ్యులకు అమృతపల్లి కోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు.

**లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గంలో**

- అధ్యక్షుడిగా చల్లగుళ్ళ నాగేశ్వరరావు
- కార్యదర్శిగా భూక్యా రంజిత్ నాయక్
- ట్రెజరర్ గా గుంట్టముక్కల భరత్ కుమార్ ఎంపికయ్యారు. వీరితో పాటు పలువురు నూతన సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా

డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల ,

జోన్ చైర్మన్ కురిచేటి శ్రీనివాసరావు,

లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కమల రాజశేఖర్,

సెక్రటరీ మోర్తాల సిద్ధారెడ్డి హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

లయన్స్ క్లబ్ సభ్యులు

అడుసుమిల్లి జగదీశ్, రామలింగేశ్వర రావు, భీమవరపు వెంకటరెడ్డి, బాలనర్స రెడ్డి, తిప్పన సిద్ధులు, చావా లక్ష్మీనారాయణ, పరిమి సోమేశేఖర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ప్రమాద బాధితులకు లయన్స్ క్లబ్ అండ**

కార్యక్రమం అనంతరం లయన్స్ క్లబ్ మానవీయతను చాటుకుంది. రోడ్డు ప్రమాదంలో కాలు, తుంటి విరిగిన సొల్లేటి స్టాలిన్ వైద్య చికిత్స నిమిత్తం లయన్స్ క్లబ్ భద్రాచలం మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీరామ సంయుక్తంగా రూ.20,000/ ఆర్థిక సహాయం లయన్ పెద్దల సమక్షంలో అందజేశారు.

అలాగే సారపాకకు చెందిన చిన్నారి మంటల్లో పడి గాయపడిన ఘటన నేపథ్యంలో క్లబ్ సభ్యులు జిందా సిపారస్సు మేరకు ఆ చిన్నారి వైద్య చికిత్స నిమిత్తం తల్లిదండ్రులకు రూ.20,000/ ఆర్థిక సహాయం లయన్స్ క్లబ్ సభ్యులు అందజేశారు.

జిల్లాలోనే నెంబర్ వన్ క్లబ్‌గా నిలిపేందుకు కృషి:ప్రెసిడెంట్ చల్లగుళ్ళ నాగేశ్వరరావు ,కార్యదర్శి భూక్యా రంజిత్ నాయక్

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి భూక్యా రంజిత్ నాయక్ మాట్లాడుతూ— రాబోయే రోజుల్లో వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామను జిల్లాలోనే నెంబర్ వన్ క్లబ్‌గా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు

## భద్రాచలంలో జనవరి 27న 'టైనీ లూప్

# సౌత్ ఇండియా సిఎస్ఆర్ సమ్మిట్'

- 15 ప్రముఖ కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం
- వేదికగా భద్రాచలం 'గిరిజన భవనం'
- గిరిజన గ్రామాల సమగ్ర వికాసమే లక్ష్యం -- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాచలం, జనవరి 11 (డిడి9 వార్త)**

గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, గ్రామీణ సమాజంలో స్థిరమైన మార్పు తీసుకురావడమే ధ్యేయంగా భద్రాచలంలో ఈ నెల జనవరి 27న 'టైనీ లూప్ సౌత్ ఇండియా CSR (Corporate Social Responsibility) సమ్మిట్' ఘనంగా నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వెల్లడించారు. ఆదివారం ఆయన ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనం మరియు సారపాకలోని కళాభారతి భవనాలను సందర్శించి, సమ్మిట్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. గిరిజన భవనంలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నందున, దానినే వేదికగా ఖరారు చేస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**దీర్ఘకాలిక ప్రయోజనాలే ధ్యేయం**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సమ్మిట్‌లో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన 15 ప్రముఖ కార్పొరేట్ సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. "కేవలం తాత్కాలిక ప్రయోజనాల కోసం కాకుండా, సమాజంపై దీర్ఘకాలికంగా, సానుకూల ప్రభావం చూపేలా ఈ సదస్సును రూపొందించాం. కార్పొరేట్ దిగ్గజాలు, సి.ఎస్.ఆర్ నాయకులు, పాలసీ మేకర్స్ మరియు డెవలప్‌మెంట్ పార్ట్‌నర్స్ అందరూ ఒకే వేదికపైకి వచ్చి తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా జిల్లాలోని గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో అర్థవంతమైన మార్పుకు నాంది పలకవచ్చు" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**గిరిజన సంస్కృతికి అద్దం పట్టేలా ఏర్పాట్లు**

సమ్మిట్‌కు వచ్చే ప్రతినిధులకు జిల్లాలోని గిరిజన సంస్కృతిని, గ్రామీణ వాతావరణాన్ని పరిచయం చేసేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దీనిలో భాగంగా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించిన ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు , బెండలపాడు, కిన్నెరసాని, మొరంపల్లి బంజారా చేపల యూనిట్, జూలూరుపాడు సందర్శన , గిరిజన మ్యూజియం, బోజ్జి గుప్పలోని పురాతన గిరిజన ఇళ్ల పరిశీలన. ప్రతినిధులకు గిరిజన సంప్రదాయ వంటకాలను రుచి చూపించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ డీజీఎం చంగల్ రావు, సమ్మిట్ డైరెక్టర్ సుమంత్, టి.ఎ. శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, పోశాలు, అఖిల్ తదితర అధికారులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు

# గోదావరి నది సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

- వైభవంగా నదీ హారతి.. వెల్లువెత్తిన భక్తి భావం
- ప్రతి ఆదివారం 'దక్షిణ అయోధ్య'లో ఆధ్యాత్మిక వేడుక



**భద్రాచలం, జనవరి 11 (డిడి9 వార్త)**

పంచభూతాలలో అత్యంత కీలకమైన గంగా మాత స్వరూపమైన నదీ జలాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం భద్రాచలంలోని గోదావరి కరకట్ట వద్ద 'ది రివర్ ఫెస్టివల్'లో భాగంగా నిర్వహించిన గోదావరి హారతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ముందుగా నదీ తీరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలను కలెక్టర్ తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి హారతిని ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ సంప్రదాయబద్ధంగా సాగిన ఈ వేడుక భక్తులలో భక్తి పారవశ్యాన్ని నింపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..

**ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణ**

"దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల పుణ్యక్షేత్రానికి ఇతర రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలివస్తుంటారు. వారిలో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు, మన జీవనధార అయిన గోదావరి నది ప్రాముఖ్యతను వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. నది సంరక్షణలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు గత నెల 27 నుంచి ప్రతి ఆదివారం ఈ హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం" అని కలెక్టర్ వివరించారు.

**విజయవంతంగా 'నదీ హారతి'**

దేవస్థాన అర్చకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది సమన్వయంతో ఈ వేడుక అత్యంత వైభవంగా జరుగుతోందని కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఆధ్యాత్మిక అనుభూతిని పొందాలని ఆయన కోరారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ కోసం కలెక్టర్ తన వంతుగా వెయ్యి రూపాయలను అర్చకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈఓ దామోదర్ రావు, సీఎస్ఆర్ సమ్మెట్ డైరెక్టర్ సుమంత్, అర్చక స్వాములు రవికుమార్, వజ్జల రవి మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేడు భద్రాచలంలో 'గిరిజన దర్బార్'

- అధికారులు సకాలంలో హాజరుకావాలి - ఐటీడీఏ పీవో బి. రాహుల్

**భద్రాచలం, జనవరి 11 ( డిడి9 వార్త )**

భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో నేడు సోమవారం 'గిరిజన దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు తప్పనిసరిగా, సకాలంలో హాజరుకావాలని ఆయన ఆదేశించారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఈ దర్బార్ ప్రారంభమవుతుందని పీవో పేర్కొన్నారు. తమ సమస్యలపై ఫిర్యాదు చేయాలనుకునే గిరిజనులు పూర్తి వివరాలతో కూడిన లిఖితపూర్వక విన్నపాలను అందజేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, సంబంధిత విభాగాల అధికారులు పూర్తి సమాచారంతో దర్బార్‌కు రావాలని ఆయన స్పష్టం చేశారు.



## పండగలకి.. జాతరలకి వెళ్లే ప్రజలు జాగ్రత్త



**జనగామ. జనవరి 11(డీడీ11 వార్త)**

జనగామ జిల్లాలోని రఘునాతపల్లి మండల పరిధిలోని సంక్రాంతి పండుగ, మేడారం జాతరలకు వెళ్లే ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని రఘునాతపల్లి ఎస్ఐ డీ. నరేష్ అన్నారు శనివారం అయన మాట్లాడుతు మేడారం జాతరలకి వెళ్లే ప్రజలు తమ తమ విలువైన వస్తువులను మరియు అభారణాలను వెంట తీసుకోవాలి లేదా బ్యాంకు లాకర్ లో లేదా వెంట ఉంచుకోవాలి. ఇళ్ళకి తాళాలు వేసి వెళ్ళాలి అన్నారు. అపరిచిత వ్యక్తులు బహిరంగ ప్రదేశాలలో గాని. ప్రధాన కూడలిలో రోడ్లపైన కనిపించి నట్లు అయితే వెంటనె 100 నెంబర్ కీ లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అదేవిధన్గా చిన్నపిల్లలు గాలి పతంగాలు ఎగిరేసేటప్పుడు తాగు జాగ్రత్తలు పాటించాలని అయన తెలిపారు



## ఎరుకల రాజేశం కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం

**మంథని, జనవరి 10 (డిడి 9 వార్త):**

రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన ఇటీవల స్వర్గస్తులైన ఎరుకల రాజేశం కుమారుడు ఎరుకల శ్రీకాంత్ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్‌తో పాటు ఎల్లా రామ్మూర్తి, ఆరెల్లి కొమరయ్య, తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, వేగోళపు శ్రీనివాస్, తీగల సదయ్య, పందుల సోము, వేగోళపు సందీప్, గొల్లపల్లి నరేష్, ఎరుకల మొగిలి, తీగల వెంకటేష్, తీగల గణేష్, మట్ట రాజ్ కుమార్, తీగల సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తుందని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పరపతి సంఘలతో ఆర్థిక అభివృద్ధి

**జనగామ జనవరీ 11(డిడి 9 వార్త ):**

రఘునాతపల్లి మండల లోని ఇబ్రహీంపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి సహకార పోదుపు సంఘము 28వ వార్షికోత్సవ సందర్బంగా కమిటీ సభ్యులు మరియు కార్యావర్గ సభ్యులకి 2026 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో స్వాగతం తెలుపుతూ కార్యక్రమనికి ముఖ్య అతిథులు జనగామ జిల్లా కాంగ్రెస్ ఉప ఆద్యక్షుడు లింగాల జెగదీష్ చందర్ రెడ్డి.గారు పాల్గొన్నరు ఆర్థిక అభివృద్ధి చెందాలి అంటే సహకార సంఘాలతో అభివృద్ధి జరుగుదతుంది అని కొనియాడారు అదే విధంగా నూతనంగా ఎన్నికైనా సర్పంచ్ పోకల వెంకన్న మరియు ఉప సర్పంచ్ చింత నరేష్ గార్లని సన్మానం చేయడం జరిగింది ఇ కార్యక్రమంలో మోర్తాల మహేందర్ మేకల శంకరయ్య. పుల్ల రవి. దొరగోళ్ళ గట్టయ్య.యాదగిరి. కుడితాలు రాజు. పుల్ల సురేష్. శేఖర్. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు





## దక్షిణ భారత సీఎస్ఆర్ సమ్మిట్‌కు ఐటీసీకి ఆహ్వానం

- **కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఆహ్వాన పత్రిక అందజేత**

**భద్రాచలం, జనవరి 11 (డిడి9)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిని కాంక్షిస్తూ ఈ నెల 27న భద్రాచలంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'దక్షిణ భారత సీఎస్ఆర్ సమ్మిట్ - ట్రైనీ లూప్' కార్యక్రమానికి ఐటీసీ సంస్థను ఆహ్వానించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్, ఐఏఎస్ ఐటీసీ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) శ్రీ శ్యామ్ కిరణ్‌కు అధికారికంగా ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఈ సదస్సులో భాగంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలు, అనుబంధ ఈవెంట్లలో చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ కోరారు. సీఎస్ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత) నిధులతో జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు ఈ సమ్మిట్ ఒక వేదికగా నిలవనుంది. ఈ కార్యక్రమంలో దక్షిణ భారత సీఎస్ఆర్ సమ్మిట్ ఎగ్జిబిటర్ల విభాగ సభ్యుడు సుమంత్ వల్లాల, ఐటీసీ డీజీఎం చంగల్ రావు మరియు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి పారిశ్రామిక సంస్థల భాగస్వామ్యం అవసరమని ఈ సందర్భంగా చర్చించారు.

## విద్యుత్ శాఖలో అవినీతి జలగలు

- **మీటర్ కేటాయించాలంటే ముడుపులు ఇవ్వాల్సిందే**
- **ట్రాన్స్‌ఫార్మర్ కేటాయింపులో వేలల్లో డిమాండ్**
- **అధికారుల అడ్డగోలు వసూళ్లు..**
- **ఉన్నతాధికారులు దృష్టి సారించాలి**

**వైరా, జనవరి 10, డిడి9 వార్త**

ఖమ్మం జిల్లా వైరా మండలంలో విద్యుత్ శాఖలో అవినీతి జలగలు రాజ్యమేలుతున్నాయనే ఆరోపణలు ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి. మీటర్ ఇవ్వాలన్నా, ట్రాన్స్‌ఫార్మర్ కేటాయించాలన్నా, వ్యవసాయ మోటార్లు బిగించాలన్నా అధికారుల చేతికి ముడుపులు చెల్లించాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇళ్లకు కొత్తగా కరెంట్ కనెక్షన్ కావాలంటే కనీసం రూ.10 వేల నుండి రూ.20 వేల వరకు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వ్యవసాయ మోటార్ల బిగింపు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వంటి పనులకు అయితే రూ.30 వేల నుండి రూ.50 వేల వరకు లంచాలు ఇవ్వాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేస్తున్నామని గొప్పగా ప్రకటిస్తున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పథకాలు అధికారుల జేబుల్లోకి జారిపోతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేదల ఇళ్లకు కరెంట్ కనెక్షన్ ఇవ్వడంలో కూడా ముడుపుల మోత పెరిగిపోవడంతో బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో, చివరకు అధికారుల చేతికి డబ్బులు అందించక తప్పని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇవ్వని వారిని కార్యాలయాల చుట్టూ తిరగబెడుతూ, చిన్న చిన్న లోపాలు చూపిస్తూ పనులు ఆలస్యం చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. రైతులకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు కేటాయించకుండా, ముడుపులు ఇచ్చిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల వల్ల పంటలకు నీళ్లు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేదలు, రైతులు ఇంతగా ఇబ్బందులు పడుతున్నా, ఉన్నతాధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో జరుగుతున్న అవినీతిపై కళ్లుమూసుకుని ఉన్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యుత్ శాఖలో జరుగుతున్న ఈ అవినీతిపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వైరా మండలంలో విద్యుత్ శాఖ పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో, ఈ వ్యవహారంపై ప్రభుత్వం దృష్టి సారించి అవినీతికి చెక్ పెట్టాలని, నిజంగా అవసరమైన వారికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# మేడారం పనులు పేరుతెచ్చె విధంగా ఉండాలె..!!

- **అందరు సమన్వయంతో జాతర సక్సెస్ చేద్దాం,,,**
- **గద్దెల విస్తరణ పనులు ఎంతో అద్భుతం,,,**
- **మిగతా పనులు కూడా తొందరగా పూర్తిచేయండి,,**
- **ఆ ముగ్గురుమంత్రులకృషిఫ ఫలితమె**
- **ఆదివాసి సంస్రృ్కతి సంప్రదాయం ఉట్టిపడెలా ఉన్నాయి,**
- **ఉపముఖ్యమంత్రి భట్టి ఐ టి మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు,,,**



**ఏటూరునాగారం క్రైం డి డి 9 వార్త జనవరి 11**

పనులు పేరు తెచ్చెవిధంగా ఉండాలని,,జాతర విజయ వంతమె ప్రభుత్వ లక్ష్మమని తెలిపారు, డి సి ఎం భట్టి,ఐ టి మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు ,రెవిన్యుమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, ఉపముఖ్యమంత్రి భట్టి ఇద్వర్యంలొ అయిదు గురు మంత్రులకు కలెక్టర్ ,ఎస్పి మిగతా అధుకారులు ఘనస్వాగతం పలికారు, హెలుక్యాప్టర్ ల్యాండ్ కాగానే సీతక్క అధికారులు వెల్లి పూలమాల బొకే అందజేసి శాలువతొ సన్మానించారు అనంతరం డోలివాయిద్యాలతొ గద్దెల కుచేరుకున్నారు,సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు , గోవిందరాజు లను దర్సించుకుని మొక్కులు సమర్పించారు, ఈ గద్దెలు విస్తరణ పనులు ఎంతొబాగున్నాయన్నారు అంతెకాకుండా మాష్టర్ ప్లాన్ లొ బాగంగా ఆర్కిటిక్ ప్లాన్ తొచేసిన పనులు ప్లాన్ ప్రకారం చేశారని అభినందించారు,

**పనులు చూడముచ్చటగ ఉండె,,!!సాంప్రదాయం**

గద్దెల పనులు ఆదివాసిల సంస్రృ్కతి సంప్రదాయం ఉట్టిపడెవిధంగా ఉన్నాయి అని డి సి ఎం ,పొంగులేటి ,పొన్నం ప్రభాకర్ ,శ్రీదర్ బాబు కొనుయడారు గద్దేలచుట్టు తిరిగి పరశీలించారు, ఎంతొబాగున్నాయని అన్నారు, గద్దెలపనులు తొందరగా ఈదశకు చేరుటకు ముగ్గురు మంత్రుల రాతిపలక ఎంతొ ఉందన్నారు ఇందులొ సీతక్క పట్టుదల కృషి మేడారంలోనె,ఉండి పనులుచూడటం భక్తులకు ఆనందంగా ఉందని పిస్తుందన్నారు రాతిపైచ శిల్పాలు ఎంతొ బాగు న్నాయన్నారు,,ఏమైనపనులు మిగిలితె తొందరగా జనవరి15 లోపలపూర్తి చేయలని ఆదేశించారు,,ప్రభుత్వం పట్టుదల ప్రతుష్టాత్మకంగా చేపిస్తుందని తెలిపారు,

**అధుకారులతొసమీక్ష సమావేశం,,,!!**

మేడారంలోని హరితా హ,టల్ లొ అన్నిశాఖలతొ సమీక్ష సమావేశం నిర్వహించారు ముఖ్యంగా తొమ్మిది శాఖలు చేపట్టిన పనులవివరాలు చేప్పాలని ఆదేశుంచారు, అధికారులు చేట్టిన పనులు ఏమేరకు ఎంతశాతం పూర్తయినాయి ఇంకా ఏమైనాలోటు పాట్లు ఉన్నాయనెది సర్దుకోవాలని పదే పదే సూచించారు కదా ఇంకా అసంపూర్తిగా ఉండటం

ఏమిటి? అనిప్రశ్నించారు, మేడారం పనులతొ మంచిపేరు రావాలని కోరారు ,,ప్రతిష్టాత్మకంగా చేట్టిందని ఆదివాసి సంప్రదాయం ప్రపంచవ్యాప్తంగా ఉట్టిపడే విధంగా ఉన్నాయన్నారు,

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఫైర్ స్టేషన్ అధికారులు..

- **ప్రజల భద్రతకు ఫైర్ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయం..**

**మణుగూరు. జనవరి 11 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నాడు మణుగూరు ఫైర్ స్టేషన్ అధికారులు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల భద్రత కోసం అగ్నిమాపక సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయం అని పేర్కొన్నారు. వారి సేవలకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ హెడ్ బాబ్జీ, పి. నరేష్ బాబు, ఎమ్.విష్ణు, పి. సునీల్ కుమార్, పి.వెంకటేశ్వర్లు తదితర ఫైర్ స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

# కొత్తులారంలో 'మెగా' వైద్య సేవలు

- **రక్తదాన శిబిరం - ఉచిత వైద్య శిబిరం**
- **మానవత్వాన్ని చాటుకున్న 30 మంది రక్తదాతలు**
- **300 మందికి ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ**
- **శ్రీ పి.వి. నరసింహారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిబిరం**
- **ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు -- డాక్టర్ కందుల గోపాలకృష్ణ , డాక్టర్ కందుల చైతన్య , డాక్టర్ పోతరాజ్ ప్రశాంత్**



**మునుగోడు, జనవరి 11 ( డి డి9 వార్త)**

మునుగోడు మండల పరిధిలోని కొతూలారం గ్రామంలో ఆదివారం సేవా దృక్పథం వెల్లివిరిసింది. శ్రీ పి.వి. నరసింహారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన మరియు ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. స్థానిక ఎం.పి.పి.ఎస్ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరం వందలాది మందికి వరప్రదాయినిగా మారింది.

**రక్తదానం - పునర్జన్మతో సమానం**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కందుల జగదీశ్వర్ గౌడ్, సర్పంచ్ జాల జంగయ్య, బీసీ సంక్షేమ సంఘం నేత జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. "అమ్మ జన్మనిస్తే.. ఆపదలో ఉన్నవారికి మనం ఇచ్చే రక్తం పునర్జన్మను ఇస్తుంది" అని వారు పిలుపునిచ్చారు. ఈ పిలుపునకు స్పందించిన సుమారు 30 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి తమ ఉదారతను చాటుకున్నారు.

**పేదలకు అండగా.. ఉచిత వైద్యం**

గ్రామస్తుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 300 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల జగదీశ్వర్ గౌడ్, కందుల గోపాల కృష్ణ, కందుల చైతన్య, మరియు పోతరాజ్ ప్రశాంత్ లు రోగులను క్షుణ్ణంగా పరీక్షించి, అవసరమైన వారికి ఉచితంగా రక్త పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు చేరువ చేయడమే తమ ట్రస్ట్ లక్ష్యమని నిర్వాహకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కందుల నాగరాజు, కందుల లోకేష్, ప్రశాంత్, రవికుమార్, చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్ తో పాటు గ్రామ ప్రముఖులు, ట్రస్ట్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు